చూసిన కనులదే
కనుల పండువగా బ్రహ్మోత్సవాలు



ఎలా.. జరిగింది!

రాయవరంలో బాణసంచా పేలుడుపై దర్యాప్తు ఆరంభం.. విచారణ జరిపిన ద్విసభ్య బృందం

ఈనెల 8న రాయవరంలో బాణసంచా తయారీ కేంద్రంలో పెద్ద ఎత్తున పేలుడు సంభవించింది.. ఆ ప్రమాదంలో మొత్తం 10 మంది దుర్మరణం పాలయ్యారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పేలుడు జరిగిన ప్రాంతంలో శుక్రవారం ప్రమాదంపై విచారణ చేపట్టారు. 9



ద్విసభ్య బృందం సభ్యులు ఎస్.సురేష్‌కుమార్, ఆర్కే రవికృష్ణలకు ఘటనా వివరాలు వివరిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

చూసిన కనులదే భాగ్యమట.. అవును మరి.. ఆ స్వామిని దగ్గర చూసి భక్తజనం పరవశించిపోతున్నారు.. కన్నులారా తిలకించేందుకు భక్తజనం పోటీపడుతున్నారు.. ఎక్కడెక్కడి నుంచో తరలివచ్చి స్వామిని వేడుకుంటున్నారు.. వాడపల్లి వేంకటేశ్వరస్వామి 13వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజు కనులపండువగా సాగాయి. కల్కి అలంకరణలో శ్రీవారు అశ్వ వాహనంపై భక్తుల గోవిందనామస్మరణ నడుమ మాడవీధుల్లో విహరించారు. 9



మందుబాబులు



- ఏపీ ఎక్సయిజ్ సురక్షా యాప్
- ఇక నకిలీ మద్యానికి చెక్
- క్యూఆర్ కోడ్‌తో బాటిల్ చిట్టా
- నకిలీపై ఫిర్యాదు చేయవచ్చు
- నాణ్యతపై ప్రభుత్వం దృష్టి

సురక్షతం!

స్కాన్ చెయ్.. నకిలీ పట్టేయ్

ఇప్పుడు సురక్ష యాప్

నకిలీ మద్యం తయారీ, విక్రయాలు లేకపోయినా.. ఒకవేళ ఎక్కడైనా చాటుమాటుగా అధికారుల కళ్లుగప్పి చేస్తున్నా వారి పనిపట్టడానికి ఏపీ ఎక్సయిజ్ సురక్ష యాప్‌ని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. దీంతో నాణ్యతపై ఎవరినీ అడగాల్సిన అవసరం లేదు. యాప్ ద్వారా సులభంగా తెలుసుకోవచ్చు. ఎక్కడ, ఏ పరిమాణంలో, ఏ బ్రాండ్ మద్యం కొనుగోలు చేసినా వినియోగదారుడు తక్షణ ఆ బాటిల్‌లో మద్యం వివరాలు తెలుసుకోవచ్చు. గూగుల్ ప్లే స్టోర్ నుంచి సురక్ష యాప్ ఏపీ ఎక్సయిజ్ డిపార్ట్‌మెంట్‌ని డౌన్‌లోడ్ చేసుకోవాలి. సెల్‌ఫోన్‌లో ఉండే క్యూఆర్ కోడ్ స్కానర్‌తో బాటిల్‌పై ఉండే క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేస్తే బ్రాండ్ పేరు, లైసెన్స్, తయారీ స్థలం తదితర వివరాలు వస్తాయి. ఒకవేళ మద్యం నకిలీ అయితే చట్టబద్ధమైన హెచ్చరిక మెసేజ్ వస్తుంది. 'డిటెయిల్స్ నాట్ ఫౌండ్' అని వచ్చినా నకిలీ మద్యమనే అర్థం చేసుకోవాలి. యాప్‌లోని సమాచారం రాష్ట్రస్థాయి అధికారులకు చేరుతుంది. వినియోగదారుడు ఎక్సయిజ్ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు.

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

వైసీపీ ప్రభుత్వ హయాంలో నకిలీ మద్యాన్ని పారించారు. మందుబాబుల జేబులు, ఆరోగ్యాలకు చిల్లు పెట్టారు.అయితే కూటమి ప్రభుత్వం మద్యం పాలసీని ఆసాంతం మార్చేసింది. నాణ్యమైన సరుకు, బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చింది. ధరలను తగ్గించింది. మందుబాబులకు నిజం తెలియడం ప్రధానమనే ఉద్దేశంతో ప్రభుత్వం సురక్ష ఏపీ ఎక్సయిజ్ డిపార్ట్‌మెంట్ అనే యాప్‌ని అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా మద్యం తయారీ వివరాలు పక్కాగా తెలుసుకోవచ్చు. ఒకవేళ నకిలీ అయితే ఇట్టే పట్టేస్తుంది. ఆపై ఎక్సయిజ్ అధికారులు ఆ తయారీ, విక్రయదారుల పనిపడతారు. యాప్‌పై ఉమ్మడి జిల్లాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

వైసీపీ హయాంలో..

వైసీపీ ప్రభుత్వం ఎక్సయిజ్ శాఖను అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే. నాసిరకం మద్యాన్ని ఐదేళ్లు పారించడానికి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్‌ఈబీ-సెబ్) అంటూ ఓ కొత్త విభాగాన్ని సృష్టించారు. మద్యం అమ్మకాలు, అక్రమాలపై అసలు నిఘా, తనిఖీలు, చర్యలు లేకుండా చేశారు. నాసిరకం మద్యాన్ని అధిక రేట్లతో తాగించారు. అలాగే సొంత తయారీ మద్యాన్ని తాగించడానికి బ్రాండెడ్ మద్యాన్ని రాకుండా చేశారు. ఎంసీ వంటి అంతర్జాతీయ కంపెనీలు సైతం రాష్ట్రానికి ఐదేళ్లు రాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ అన్ని బ్రాండ్లు రాష్ట్రంలో అడుగు పెట్టాయి. ఇప్పుడు నాణ్యమైన సరుకు దొరుకుతున్నా.. నాలుగు బాటిళ్లలో ఒకటి కల్తీ అంటూ వైసీపీ నాయకులు యాగీ చేస్తున్నారు.

కూటమి వచ్చాక..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్ పిచ్చి బ్రాండ్ల తయారీకి అడ్డుకట్ట వేశారు. తమిళనాడు, కర్నాటక, కేరళ, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లోని మద్యం పాలసీపై ఉన్నతాధికారులతో అధ్యయనం చేయించారు. కమిటీ నివేదిక ఆధారంగా కొత్త పాలసీ వచ్చింది. 2019కి ముందు టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన విధానాన్ని తీసుకొచ్చారు. ఈ క్రమంలో ప్రైవేటు షాపులు, పాత మద్యం బ్రాండ్లు అందుబాటులోకి వచ్చాయి. అంతర్జాతీయ స్థాయి కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకొంది. యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్, ఖాసా డిస్టలరీస్ కంపెనీ, పీరి డిస్టలరీస్ లిమిటెడ్ వంటి కంపెనీలతో ఒప్పందాలు కుదిరాయి. నాణ్యమైన బ్రాండ్లు సరసమైన ధరలతో అందుబాటులోకి వచ్చాయి.ప్రస్తుతం 200 వరకూ బ్రాండ్లు అందుబాటులో ఉన్నాయి. ఉమ్మడి తూర్పుగోదావరిలో 400 వరకూ ప్రైవేటు మద్యం దుకాణాలు, 30 బార్లు ఉన్నాయి. నెలకు రూ.300 కోట్ల వరకూ అమ్మకాలు జరుగుతున్నాయి.

సురక్షా యాప్‌తో సులభంగా



సురక్షా-ఏపీ ఎక్సయిజ్ యాప్‌తో మద్యం నాణ్యత సులభంగా తెలుసుకోవచ్చు.నకిలీ మద్యం తయారీ, విక్రయాలు లేవు. ఎప్పటికప్పుడు మద్యం దుకాణాలు,బార్లు తనిఖీలు చేసి నమూనాలను ల్యాబ్‌లకు పంపిస్తున్నాం. ఇప్పటి వరకూ నకిలీ ఆనవాళ్లు లభ్యం కాలేదు.నిరంతర నిఘాతో పాటు ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేశాం. అక్రమ మద్యం, సారా సమాచారాన్ని ఎక్సయిజ్ అధికారులకు చేరవేస్తే వివరాలు గోప్యత పాటిస్తాం.

- లావణ్య, ఎక్సయిజ్ సూపరింటెండెంట్



తీరప్రాంత కాలుష్య నివారణ 100 రోజుల ప్రణాళికపై రాష్ట్ర, జిల్లా అధికారులు, శాస్త్రవేత్తలతో సమీక్షిస్తున్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

మత్స్యకారుల జీవితాల్లో మార్పునకు కార్యాచరణ

తీరప్రాంత కాలుష్య నివారణ 100 రోజుల ప్రణాళికపై సమీక్ష

మంగళగిరిలో అధికారులతో సమావేశమైన డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

పిఠాపురం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారుల జీవితాల్లో మెరుగైన మార్పులు తీసుకువచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు. మత్స్యకారుల వేట సామర్థ్యం, మరింత పెంపొందించేందుకు ఉన్న అవకాశాలు, వారికి అదనపు ఆదాయం వచ్చేలా తీసుకునే చర్యలపై అధికారులు, శాస్త్రవేత్తలతో ఆయన సుదీర్ఘంగా చర్చించారు. తీర ప్రాంత కాలుష్య నివారణతోపాటు మత్స్యకారులు ప్రస్తావించిన సమస్యలు, అంశాలు పరిష్కారం, దీనికి సంబంధించిన 100 రోజుల ప్రణాళికపై మంగళగిరిలోని డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో పవన్‌కల్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మత్స్య శాఖ ఉన్నతాధికారులు, విశాఖపట్నానికి చెందిన సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీఎంఎఫ్ఆర్ఐ) శాస్త్రవేత్తలు, కాకినాడ జిల్లా అధికారులతో శుక్రవారం సమావేశమయ్యారు. ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార గ్రామాల్లో సదుపాయాలు కల్పించడంతో పాటు వారి జీవనోపాధి మెరుగుకు ఉన్న అవకాశాలను అన్వేషించాలని సూచించారు. చేపల వేటలో మెలకువలు నేర్పడం, నైపుణ్యం పెంచడం తదితర అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. వీటితోపాటు మత్స్య సంపదను పెంపొందించడం తదితర అంశాలపై విశాఖ సీఎంఎఫ్ఆర్ఐ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జోయ్ కె కిజాకుడాన్ సలహాలు, సూచనలు తీసుకున్నారు. వీటి అమలుకు గల అవకాశాలను పరిశీలించాలని కాకినాడ జిల్లా అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా నుంచి కాకినాడ కలెక్టర్ సగిలి షాన్‌మోహన్, ఎస్పీ బిందుమాధవ్, పాడా ప్రాజెక్టు డైరెక్టర్ చైత్రవర్షిణి పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న హౌసింగ్ పీడీ సత్యనారాయణ

ఉద్యోగుల పీజీఆర్ఎస్‌కు 13 అర్జీలు

కలెక్టరేట్ (కాకినాడ), అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు శుక్రవారం కలెక్టరేట్‌లోని వివేకానంద హాలులో ఉద్యోగులకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. హౌసింగ్ పీడీ సత్యనారాయణ వివిధ సమస్యలపై ఉద్యోగుల నుంచి 13 అర్జీలు స్వీకరించారు. వినతులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని చెప్పారు.



డాక్టర్ విజయశేఖర్

ఆర్ఎంసీ వైస్ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ విజయశేఖర్

జీజీహెచ్ (కాకినాడ), అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కాకినాడ రంగరాయ వైద్య కళాశాల న్యూరోసర్జరీ విభాగాధిపతి డాక్టర్ విజయశేఖర్‌ను వైస్ ప్రిన్సిపాల్‌గా నియమిస్తూ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.విష్ణువర్ధన్ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా సౌలభ్యం కోసం ఈ మార్పు చేశామన్నారు. ఇప్పటివరకు వైస్ ప్రిన్సిపాల్ ఉన్న డాక్టర్ ఉమామహేశ్వరరావు ఫోరెన్సిక్ విభాగాధిపతిగా కొనసాగుతారు.

ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా అమలుచేయాలి

డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న డ్వామా పీడీ వెంకటలక్ష్మి

కలెక్టరేట్(కాకినాడ), అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని జిల్లాలో మరింత సమర్థవంతంగా అమలుచేయాలని డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వివేకానంద సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో ఎంపీడీవోలు, ఏపీవోలు, పంచాయతీరాజ్ డీఈలు, ఏఈలకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశాల మేరకు ఈ పథకాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఉపాధి కూలీల ఆధార్ కార్డులను ఈ-కేవైసీతో అనుసంధానం చేయాలన్నారు. మెటీరియల్ కాంపోనెంట్ పనుల టెండర్ల ప్రక్రియను వివరించారు. వార్షిక ప్రణాళిక 2026-27 కింద పనుల గుర్తింపుపై సమీక్షించారు. పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస్, డ్వామా కార్యాలయ పరిపాలనాధికారి అబ్రహం లింకన్, డ్వామా ఫైనాన్స్ మేనేజరు విజయభాస్కర్, ఏపీడీలు పాల్గొన్నారు.

మేలో ముహూర్తం



సామర్లకోట వద్ద కొత్త ఫ్లైఓవర్, రహదారి పనులు



- సామర్లకోట-కాకినాడపోర్టు నాలుగు వరుసల రహదారి ప్రారంభం ఖరారు
- మే నాటికి మొత్తం పనులన్నీ పూర్తికి హైవే అథారిటీ కసరత్తు
- ఈ ఆగస్టుకే పనులన్నీ పూర్తికావలసి ఉన్నా ఫ్లైయాష్ సమస్యతో జాప్యం
- ఇప్పటికే సామర్లకోట, అచ్చంపేటలో మూడు చోట్ల ఫ్లై ఓవర్ల నిర్మాణం పూర్తి
- రూ.548 కోట్లతో 26 కిలోమీటర్లమేర 2023 ఆగస్టులో మొదలైన పనులు

(కాకినాడ,ఆంధ్రజ్యోతి)

సామర్లకోట-అచ్చంపేట- కాకినాడ పోర్టు మధ్య ఏడీబీ రోడ్డు త్వరలోనే అందుబాటులోకి రాబోతోంది. ఎట్టిపరిస్థితుల్లో వచ్చే ఏడాది మేనాటికి దీనిని ప్రారంభించేందుకు అధికారులు ముహూర్తం ఖరారు చేశారు. ప్రస్తుతం ఈ రహదారి నాలుగు లేన్లలో భాగంగా స్ట్రక్చర్లు, ఫ్లైఓవర్ల నిర్మాణం పూర్తయిపోయింది. నాలుగులైన్ల రోడ్డు నిర్మాణమే చకచకా కదలాల్సి ఉంది. 2023లో రూ.548కోట్లతో కేంద్రం 26కిలోమీటర్ల మేర ఏడీబీ రహదారిని నాలుగులేన్ల విస్తరణ పనులను కాంట్రాక్టర్లకు అప్పగించింది.

కీలక నిర్మాణాలన్నీ చకచకా...

తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని రాజానగరం వద్ద ఎన్‌హెచ్ 16 నుంచి కాకినాడ పోర్టు వరకు ఏడీబీ రహదారి విస్తరించి ఉంది. ఈ రహదారి మీదు కాకినాడ యాంకరేజ్,డీప్‌వాటర్ పోర్టులకు ఆంధ్ర, తెలంగాణ, ఒడిషా, పశ్చిమబెంగాల్, కేరళ తదితర రాష్ట్రాల నుంచి వందలాది లారీలు బియ్యం, గ్రానైట్, ఎరువులతోపాటు రకరకాల కార్గో ఎగుమతి, దిగుమతుల కోసం నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ క్రమంలో రాజానగరం ఏడీబీ రోడ్డు నుంచి సామర్లకోటకు చేరుకోగానే అక్కడి నుంచి పోర్టు వరకు రహదారి నరకప్రాయంగా మారింది. దీంతో పోర్టుకు రాకపోకలు సాగించే వాహనాలతోపాటు కాకినాడ నగరంలోకి వచ్చిపోయే వాహనదారులకూ తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రాత్రయితే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో భారతమాల ప్రాజెక్టులో భాగంగా సామర్లకోట నుంచి కాకినాడ పోర్టు వరకు ప్రస్తుతం ఉన్న ఇరుకు రోడ్డును నాలుగులేన్లుగా విస్తరించడానికి హైవే అథారిటీ 2023లో ప్రతిపాదనలు సిద్ధం చేయగా, దీనికి కేంద్రం ఆమోదం తెలిపి టెండర్లు పిలిచింది. ప్యాకేజీ-1 కింద సామర్లకోట నుంచి అచ్చంపేట వరకు 12.5 కిలోమీటర్ల నాలుగు వరుసల రహదారి కాంట్రాక్టును రూ.408కోట్లకు భారతీయ రైల్వేకు చెందిన రైల్ వికాస్ నిగం (ఆర్‌వీఎన్ఎల్) సంస్థ దక్కించుకుంది. ఈసంస్థ 2023 ఆగస్టులో హైవే అథారిటీతో ఒప్పందం కుదుర్చుకుంది. అయితే పనులు మొదలుపెట్టడానికి రంగంలోకి దిగగా, పాత అలైన్‌మెంట్ ప్రకారం సామర్లకోటలో వందలాది ఇళ్లను కూల్చాల్సి వస్తోంది. పక్కనే రైల్వే ట్రాకులు, ఆర్వోబీ అడ్డం వస్తున్నాయి. వీటన్నింటిని తొలగిస్తే ఖర్చు పెరిగిపోతుందనే భయంతో హైవే అధికారులు అలైన్‌మెంట్ మార్చి కొత్త బైపాస్ రహదారి ఖరారు చేశారు. రాక్‌సిరామిక్ నుంచి ఎఫ్‌సీఐ గోదాము అక్కడి నుంచి షుగర్ ఫ్యాక్టరీ వెనుక నుంచి కొత్తగా నాలుగు వరుసల రహదారి ప్రతిపాదించారు. రైల్వేస్టేషన్ ఆర్వోబీ దాటిన తర్వాత గోదావరి కాలువ మీదుగా సామర్లకోట ప్రస్తుత రోడ్డుకు కొత్త హైవే కలుపుతున్నారు. అక్కడి నుంచి ఉండూరు మీదుగా అచ్చంపేట వరకు నాలుగు వరుసల రోడ్డు నిర్మిస్తున్నారు.మొత్తం 12.5కి.మీ. నాలుగు లేన్లలో రాక్‌సిరామిక్ నుంచి ఉండూరు వరకు పూర్తిగా ఆరు కిలోమీటర్లు కొత్తగా రహదారి నిర్మిస్తుండగా, అక్కడి నుంచి అచ్చంపేట వరకు ఉన్న రహదారిని నాలుగు వరుసలకు విస్తరిస్తున్నారు. ఈ అలైన్‌మెంట్‌మెంట్ మార్పుతో రహదారి పనులు చాలాకాలం ఆగిపోయాయి. మార్చిన అలైన్‌మెంట్ కోసం 54 హెక్టార్ల భూమి సేకరించాల్సి వచ్చింది. ఇందులో 21 హెక్టార్లు ప్రభుత్వ భూమి, ఆరు గ్రామాల్లో 33 హెక్టార్లు ప్రైవేటు భూమి తీసుకున్నారు. ఇందుకోసం పరిహారం కింద హైవే అధికారులు రూ.240కోట్లు చెల్లించారు. ఈ చిక్కుముళ్లన్నీ తొలగించి ఏడాదిన్నర కిందట పనులు ముమ్మరం చేయగా, ప్రస్తుతం 70శాతం పూర్తయ్యాయి. నాలుగు వరుసల్లో అత్యంత కీలకమైన సామర్లకోట రాక్‌సిరామిక్, అచ్చంపేటవైపు వెళ్లే పాత ఫ్లైఓవర్ సమీపంలో రోడ్డు ఓవర్ బ్రిడ్జి, అచ్చంపేటలో మరో ఫ్లైఓవర్ అన్నీ పూర్తయిపోయాయి. ఇవికాకుండా 23చోట్ల కల్వర్టుల నిర్మాణం కూడా పూర్తయింది. అనేకచోట్ల నాలుగు వరుసల కోసం ఉన్న రోడ్డును ఇరువైపులా తవ్వి నిర్మాణంకోసం సిద్ధమయ్యారు. మిగిలిన 30శాతం పనుల కింద రహదారి నిర్మాణమే జరగాల్సి ఉంది. అయితే నాలుగు లేన్ల రహదారి నిర్మాణానికి, ఆర్వోబీలు,ఫ్లైఓవర్ల అను సంధానానికి అత్యంత కీలకమైన ఫ్లైయాష్ సరిపడా లభ్యత లేక పనులు కొంతకాలంగా నిలిచిపోయాయి. డిసెంబరు నాటికే మొత్తం పనులు పూర్తికావలసి ఉండగా, ఈ సమస్యతో పనులు కదలడం లేదు. ఈ పనులకు మొదటినుంచీ విశాఖలోని ఎన్టీపీసీ థర్మల్ విద్యుత్ కేంద్రం ఫ్లైయాష్ సరఫరా చేస్తోంది. కానీ ఉన్నట్టుండి కొరత పేరుతో సరఫరా నిలిపివేసింది. దీంతో తాజాగా అధికారులు విశాఖలోని హిందూజాను సంప్రదించగా, సరఫరా విషయమై చర్చలు కొనసాగుతున్నాయి. అక్కడి నుంచి ఫ్లైయాష్ రాగానే రహదారి పనులు వేగవంతం చేయనున్నట్లు అధికారులు వివరించారు. ప్యాకేజీ-2 కింద అచ్చంపేట జంక్షన్ కాకినాడ యాంకరేజ్ పోర్టు వరకు 13.2 కిలోమీటర్ల మేర నాలుగు లేన్ల రహదారి సైతం చివరి దశకు వచ్చింది. ఆర్‌కే ఇన్‌ఫ్రా అనే కంపెనీ ఈ కాంట్రాక్టు దక్కించుకగా, ఆచివర నుంచి ఈచివరి వరకు కొత్త రహదారి కోసం ఇరువైపులా తవ్వి తారుమినహా అంతా సిద్ధం చేశారు. అయితే అక్కడక్కడా డ్రైన్ల అనుసంధానం, రహదారికి ఇతర రోడ్లను కలిపే చోట్ల నావికాదళానికి చెందిన భూములు తగులుతున్నాయి. నేవీ అధికారులతోను ఎన్‌హెచ్ సంప్రదింపులు జరుపుతోంది.

చిత్రజ్యోతి
SINCE 1965

పంచాయతీ సెక్రటరీ



వింటేజ్ కపుల్ శివాజీ, లయ మరోసారి కలసి నటిస్తున్న చిత్రం నిర్మాణదశలో ఉంది. ఈటీవీ విన్‌తో కలసి శివాజీ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఆయన పంచాయతీ సెక్రటరీ శ్రీరామ్‌గా నటిస్తున్నారు. దీపావళి పండగ సందర్భంగా ఈ చిత్రం నుంచి శివాజీ లుక్ విడుదల చేశారు. తన కుటుంబంతో కలసి దీపావళి పండగ సెలబ్రేట్ చేసుకోవడానికి పటాసులు తీసుకెళుతున్న లుక్ అది. అన్యాయాన్ని సహించని వ్యక్తిగా, నిజాయతీపరుడిగా శివాజీ ఇందులో నటిస్తున్నారు. భార్యాబిడ్డలే అతని ప్రపంచం, వాళ్ల కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా వెనుకాడని వ్యక్తి పాత్రలో శివాజీ అభినయం ఆసక్తికరంగా ఉంటుందని దర్శకుడు సుధీర్ శ్రీరామ్ చెప్పారు. చిత్రం టైటిల్, ఇతర విశేషాలు త్వరలో వెల్లడిస్తామన్నారు. అలీ, ధనరాజ్, ప్రిన్స్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్ తదితరులు ఈ చిత్రంలో నటిస్తున్నారు.

వంద శాతం హిట్ కొడతాం

సుధీర్ బాబు



సుధీర్ బాబు ప్రధాన పాత్రధారునిగా దర్శకద్వయం వెంకటేశ్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ తెరకెక్కిస్తోన్న చిత్రం 'జటాధర'. ఈ సినిమా ద్వారా బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్‌కు మంచి స్పందన లభిస్తోంది. తాజాగా ప్రిన్స్ మహేశ్‌బాబు సోషల్ మీడియా వేదికగా ట్రైలర్ రిలీజ్ చేశారు. ట్రైలర్‌లో భూత పిశాచాలు, శాపగ్రస్త ఆలయాలు, ఆధ్యాత్మిక యుద్ధాలను కళ్లు తిప్పుకోలేని విధంగా చూపించారు. సుధీర్ బాబు నేలపై ఉన్న రక్తం తాగుతూ తపస్సులోకి వెళ్లే సన్నివేశం ఒళ్లు జలదరింపజేస్తుంది. భయానక సన్నివేశాలతో పాటు భారతీయ పురాణ వైభవాన్ని కూడా అద్భుతంగా తెరకెక్కించారు. అనంతరం నిర్వహించిన వేడుకలో హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ 'ఈ సినిమాలో అద్భుతమైన కథ ఉంది. అంతకు మించిన భావోద్వేగాలుంటాయి. ధన పిశాచి పాత్రలో సోనాక్షి సిన్హా అదరగొట్టారు. ప్రేక్షకుల డబ్బులకు విలువ ఇచ్చినప్పుడు సినిమా వంద శాతం విజయం సాధిస్తుంది. 'జటాధర' కూడా వంద శాతం హిట్ కొడుతుంది. నవంబరు 7న కుటుంబ సభ్యులందర్నీ సినిమాకు తీసుకెళ్లండి' అని అన్నారు. నటి శిల్పా శిరోద్కర్ మాట్లాడుతూ 'చాలా రోజుల తర్వాత 'జటాధర'తో తెలుగులో నటించడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు.

విజయం సాధించాం

సిద్ధు జొన్నలగడ్డ



"తెలుసు కదా' సినిమా చేయాలని అనుకున్నప్పుడు నా మనసులో ఒక భయం ఉండేది. ఆ భయం యాక్టర్‌గా కాదు రైటర్‌గా. ప్రతీ సన్నివేశంలో పంచులు లేకుండా ప్రేక్షకుల్ని మెప్పించగలమా అనే సందేహం ఉండేది. ఈ రోజు ఆ భయం పోయింది. థియేటర్ల ఎదుట హౌస్‌ఫుల్ బోర్డులు చూస్తుంటే మేము విజయం సాధించామనే ఆనందం కలిగింది. సినిమాకు అన్ని చోట్ల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని అన్నారు హీరో సిద్ధు జొన్నలగడ్డ. ఆయన కథానాయకుడిగా నీరజ కోన తెరకెక్కించిన చిత్రం 'తెలుసు కదా'. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బేనర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఈ సందర్భంగా చిత్రబృందం ప్రెస్ మీట్ నిర్వహించింది. చిత్ర దర్శకురాలు నీరజ కోన మాట్లాడుతూ 'సినిమాకు వస్తున్న స్పందనను చూస్తుంటే చాలా ఎమోషనల్‌గా ఉంది. చిత్ర కథలో మేము కనెక్ట్ అయిన పాయింట్‌తో ప్రేక్షకులు కూడా అంతే అద్భుతంగా కనెక్ట్ అయ్యారు. మా నిర్మాతలు విశ్వ గారు, కృతి గారు, హీరో సిద్ధు, హీరోయిన్లు రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి, చిత్ర బృందం మొత్తానికి కృతజ్ఞతలు' అని అన్నారు. నటుడు వైవా హర్ష మాట్లాడుతూ 'మా చిత్రాన్ని విజయవంతం చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని చెప్పారు.

సందేశాత్మకం



జాతీయ అవార్డు గ్రహీత నరసింహ నంది దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ప్రభుత్వ సారాయి దుకాణం'. దైవ నరేశ్ గౌడ, పరిగి స్రవంతి మల్లిక్ నిర్మిస్తున్నారు. చిత్రబృందం ఇటీవలే టీజర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ 'మా సినిమా ప్రచార చిత్రాలకు చక్కని స్పందన వచ్చింది. కథానుసారం తెలంగాణ యాసలో కొన్ని పాత్రలు పలికిన సంభాషణలను కొందరు విమర్శించారు, కానీ సినిమా ఎవరినీ కించపరిచేలా ఉండదు. సందేశాత్మకంగా ఉంటుంది' అని చెప్పారు. త్వరలో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని దర్శకుడు తెలిపారు.



అనుబంధాలను ఆవిష్కరించే చిత్రం

'నేను నటించే సినిమాలు చాలా బావుంటాయి అనే ఇమేజ్‌ను ప్రేక్షకుల దగ్గర తెచ్చుకోవాలనేదే నా ప్రయత్నం. అది 'కె-ర్యాంప్' చిత్రంతో పూర్తిగా నెరవేరుతుందనే నమ్మకం ఉంది. కుటుంబ అనుబంధాలను తెరపై గొప్పగా ఆవిష్కరించే చిత్రమిది' అని కిరణ్ అబ్బవరం అన్నారు. ఆయన కథానాయకుడిగా జైన్స్ నాని దర్శకత్వం వహించిన చిత్రం 'కె-ర్యాంప్'. రాజేశ్ దండా, శివ బొమ్మక్ నిర్మించారు. నేడు ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా శుక్రవారం చిత్రబృందం మీడియాతో ముచ్చటించింది. జైన్స్ నాని మాట్లాడుతూ 'మా సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే ప్రచార చిత్రాలతో మంచి ఆసక్తి ఏర్పడింది. ఈ సినిమాలో డైలాగ్స్ ప్రేక్షకులకు బాగా నచ్చాయి. వాటిని ప్రేక్షకులు చెబుతుంటే చాలా సంతోషంగా అనిపించింది. ప్రథమార్థంలో ప్రేమకథా, ద్వితీయార్థంలో కుటుంబ అనుబంధాలు, భావోద్వేగాలు ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటాయి' అని చెప్పారు.

జల్ సంచాయ్‌జన్ భాగీధారిలో ఆర్ఎంసీకి
జాతీయ స్థాయిలో నాలుగో స్థానం


రాజమహేంద్రవరం కార్పొరేషన్ కార్యాలయం

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు మరోసారి జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. నీటి సంరక్షణ చర్యలకు గాను దేశంలో నాలుగోవ స్థానాన్ని రాజమహేంద్రవరం కైవశం చేసుకుంది. దేశంలో 2024-25గా కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రకటించిన జలసంచాయ్ జన భాగిదారి (జేఎస్‌జేబీ) 1.0 ర్యాంకింగ్స్ ప్రకారం దేశవ్యాప్తంగా చేపట్టిన నీటి సంరక్షణ పనుల్లో రాజమహేంద్రవరం నగరం ఈ ఘనత సాధించింది. జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో చత్తీస్‌ఘడ్ రాయ్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్ నిలిచింది. రెండో స్థానంలో తెలంగాణ నుంచి గ్రేటర్ హైదరాబాద్ సాధించింది. మూడో స్థానంలో ఉత్తరప్రదేశ్ నుంచి గోరఖ్‌పూర్ కార్పొరేషన్ నిలిచింది. నాలుగో స్థానంలో ఆంధ్రప్రదేశ్ నుంచి రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ నిలిచింది. ఈ అవార్డుతో పాటు రూ.2 కోట్లు నగదు బహుమతి కూడా రాజమహేంద్రవరం కైవసం చేసుకుంది. అ అవార్డును వచ్చేనెల 18న నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా అందుకోనున్నారు. నగరం వ్యాప్తంగా 13,298 నీటి సంరక్షణ పనులు చేపట్టినట్టు కేంద్ర బృందం పర్యటనలో ఫొటోలతోపాటు అప్లోడ్ చేశారు. జాతీయనీటీ కమిషన్ ఈ బృందం జూన్‌లో ఢిల్లీ నుంచి రాజమహేంద్రవరం వచ్చి పర్యటించింది. అప్పుడు నగరంలో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, సీవేజ్ ట్రీ ట్మెంట్ ప్లాంట్, కంబాలచెరువు, ప్రభుత్వ కార్యాలయాలు, వార్డు సచివాయాలల్లో ఇంకుడు గుంతలు పరిశీలించారు. వర్షపు నీటిని వడిసిపట్టడం, నీటిని నిల్వ చేయడం, పొదుపు చేయడం వంటి వాటిని ప్రామాణికంగా తీసుకుని ఈ ర్యాంకింగ్‌ను జాతీయ జల్‌శక్తి శాఖ రాజమహేంద్రవరానికి నాలుగో స్థానం ఇచ్చింది. జాతీయ స్థాయిలో 4వ ర్యాంక్ రావడం పట్ల కమిషనర్ రాహుల్ మీనా హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనతలో కీలక పాత్ర పోషించిన అధికారులు, సిబ్బందికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. భూగర్భ జలాల పెంపుదల, వర్షపు నీటిని సమర్థవంతంగా వినియోగించడం, ప్రజల భాగస్వామ్యం అనే ఈ మూడు ప్రధాన లక్ష్యాలతో ఈ విజయం సాధ్యమైందని మునిసిపల్ కమిషనర్ అన్నారు.

వైభవంగా శాంతి కల్యాణం


శాంతి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

మామిడికుదురు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): వైనతేయ నదీతీరంలో వేంచేసి ఉన్న అప్పనపల్లి బాలబాలాజీ సన్నిధిలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలు శుక్రవారం ముగిశాయి. శుక్రవారం మూడో రోజు ఉభయ దేవేరులతో అలంకరించిన పవిత్రాలను ఊరేగింపుగా తీసుకొచ్చి చక్రపెరుమాళ్‌కు సమర్పించారు. 108 కలశాలతో స్వామి-అమ్మవార్లకు స్నపన తిరుమంజన సేవను శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం పవిత్ర అవరోహం, మహాపూర్ణాహుతి, శ్రీవారికి ఏకాదశ ఫలరస స్నపన తిరుమంజన సేవను ఘనంగా చేశారు. లోకకల్యాణార్థం శ్రీవారి శాంతి కల్యాణం నిర్వహించారు. చతుష్ఠానార్చనలతో ప్రారంభించిన ఈ పవిత్రోత్సవాలు శ్రీపుష్పయాగం, రుత్విక్ సన్మానంతో ముగిశాయి. శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్‌స్వామి శిష్య బృందం, చలమచర్ల కృష్ణమాచార్యులు, ఆలయా ర్చకులు ఆధ్వర్యంలో సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు పర్యవేక్షణలో ఉత్సవాలను భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఘనంగా నిర్వహించారు. ఆయా పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

108 కలశాలతో స్నపన తిరుమంజన సేవ
ముగిసిన బాలబాలాజీ పవిత్రోత్సవాలు


పవిత్రాలను ఊరేగింపుగా తీసుకువస్తున్న ఏసీ సత్యనారాయణ

సామర్లకోటలో బాలుడి కిడ్నాప్

▸ 24 గంటల్లో ఛేదించిన పోలీసులు ▸ క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగింత


బాలుడిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు

సామర్లకోట, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోట పట్టణ శివారు ఏడీబీ రోడ్డులోని మట్టపల్లి వారి చెరువు మైదాన ప్రాంతానికి చెందిన గుడారాలలో నివసిస్తున్న సంచారజీవులకు చెందిన ఐదేళ్ల బాలుడు గురువారం రాత్రి కిడ్నాప్‌కు గురయ్యాడు. అప్పటివరకూ తమ చెంతనే నిద్రించిన తమ కుమారుడిని ఎవరో అపహరించుకుపోయారని సామర్లకోట పోలీసులకు దేవర కోటేష్ ఫిర్యాదు చేశారు. దీనిపై డీఎస్పీ శ్రీహరిరాజు ఆదేశాలతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం బాలుడిని టిడ్కో కాలనీలో ఒక ఇంటిలో ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. సీ-9 బ్లాక్, ఎస్ఎఫ్-6కు చెంది కేతిసీడి దేవి, ఆమె భర్త వీరబాబు కలిసి బాలుడిని కిడ్నాప్ చేసినట్టు పోలీసులు నిర్ధారించి వారిద్దరినీ అరెస్ట్ చేసినట్టు డీఎస్పీ శ్రీహరిరాజు తెలిపారు. బాలుడిని శుక్రవారం రాత్రి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. కాగా కేతిసీడి దేవి గతంలో సామర్లకోట పోలీస్టేషన్ పరిధిలో రెండు చోరీల్లో కేసుల్లో నిందితురాలిగా ఉన్నట్టు సీఐ కృష్ణభగవాన్ పేర్కొన్నారు.

రాష్ట్ర చిత్రలేఖనం పోటీల్లో కళ్యాణికి తృతీయస్థానం


సీఎం చంద్రబాబు నుంచి బహుమతి అందుకుంటున్న యజ్ఞకళ్యాణి

మండపేట, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): కేంద్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జీఎస్టీ 2.0 అమలుపై రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో మండపేట మున్సిపల్ గౌతమి హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న చల్లా యజ్ఞకళ్యాణి వేసిన చిత్రానికి రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం దక్కిందని ప్రధానోపాధ్యాయుడు దంటు శ్రీను తెలిపారు. జిల్లాలో ప్రథమస్థానం దక్కించుకోగా రాష్ట్రస్థాయిలో తృతీయస్థానంలో కైవశం చేసుకున్నట్టు చెప్పారు. అమరావతిలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నుంచి కళ్యాణి అవార్డు అందుకుందన్నారు. రాష్ట్రస్థాయిలో 13మంది విద్యార్థులు జీఎస్టీ 2.0పై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో తమ విద్యార్థికి అవార్డు దక్కడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

రామ్‌గోపాల్ వర్మపై
దేశద్రోహి కేసు పెట్టాలి
రాజమండ్రి త్రీటౌన్‌లో కేసు నమోదు

రాజమహేంద్రవరం, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): సినీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మపై దేశద్రోహి కేసు నమోదు చేయాలని తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సామాజిక విద్వేషాలకు ఆజ్యం పోస్తున్న యాంకర్ స్వప్న, వాటిని ప్రసారం చేస్తున్న ఛానల్ యాజమాన్యంపై కూడా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. రామ్‌గోపాల్ వర్మ ఆగడాలు రోజురోజుకూ శ్రుతి మించిపోతున్నాయని ఆరోపించారు. హిందూ దేవుళ్లపై అసభ్యకరంగా సామాజిక మాధ్యమాల్లో మాట్లాడుతూ మత సామరస్యానికి విఘాతం కలిగిస్తున్నారన్నారు. ఆర్జీవీ వ్యాఖ్యలు యువత జీవితాలకు ప్రమాదకరంగా ఉన్నాయన్నారు. వాటిని స్వప్న మరింత రెచ్చగొడుతోందని పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని త్రీటౌన్ సీఐ అప్పారావు తెలిపారు.

24 మందికి రూ.2.52 లక్షల ఫైన్

ఆలమూరు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు, అంగర, మండపేట, మండపేట రూరల్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 24 మందిని శుక్రవారం కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరికి రూ.10,500 చొప్పున జరిమానా విధిస్తూ ఆలమూరు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ప్రవీణ్ కుమార్ తీర్పు చెప్పారు.

నిన్న రూ.1500.. నేడు రూ.800

●అధిక సంఖ్యలో యానాం మార్కెట్‌కు చీరమేను ● సగానికి సగం తగ్గిన ధర


యానాం పుష్కర్‌ఘాట్ వద్ద చీరమేను కోసం మాంసాహార ప్రియులు



యానాం, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): యానాం నియోజకవర్గంలో శనివారం చీరమేను అమ్మకాలు, కొనుగోళ్లతో జాతరను తలపించింది. తూర్పుగాలుల సమయంలో ఈ చీరమేను మత్స్యకారులకు దొరుకుతుంది. తూర్పుగాలుల సయయంలో నీటి అడుగు భాగం నుంచి ఉపరితలం(నీటిపైకి)మీదకు చేరుతుంది. యానాంలో శనివారం అధిక సంఖ్యలో చీరమేను దొరకడంతో మత్స్యకారులకు కాసుల వర్షం కురిపించింది. ఒక్క రోజే సుమారు రూ.20 లక్షల మేర వ్యాపారం జరిగింది. ఉదయం నుంచి అధికసంఖ్యలో మార్కెట్‌కు చీరమేను రావడంతో రాజీవ్ బీచ్‌లోని పుష్కర్‌ఘాట్ వద్ద సందడి వాతావరణం నెలకొంది. బకెట్టు, బిందుల్లో చీరమేను యానాం పుష్కరఘాట్ వద్ద గల మార్కెట్‌కు తీసుకువస్తున్నారు. రెండు రోజుల క్రితం సేరు(1లీటరు) రూ.1500 నుంచి రూ.1600 వరకు అమ్మిడైతే శనివారం రూ.750 నుంచి 800వరకు విక్రయించారు. ధర తగ్గిందని తెలియడంతో మాంసాహర ప్రియులు బకెట్లను హాట్‌కేక్‌లగా కొనుగోలు చేసి పట్టుకునిపోయారు, మరో రెండు రోజులపాటు ఇదే కొనసాగితే ధర రూ.500 వరకు వచ్చే అవకాశం ఉంది.

జాతీయ కబడ్డీ పోటీలకు ప్రియాంక ఎంపిక


ప్రియాంకను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాజమహేంద్రవరం కల్చరల్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థిని కబడ్డీ క్రీడలో జాతీయ స్థాయికి ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ పి.రాఘవ కుమారి తెలిపారు. ఈ నెల 12, 13 తేదీల్లో గొల్లలమామిడాడలో నిర్వహించిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అంతర రాష్ట్ర కబడ్డీ జట్టు ఎంపిక పోటీల్లో తమ కళాశాలలో బీఎస్సీ సెకండియర్ విద్యార్థిని ఎల్.ప్రియాంక కనబరిచి 2025-26కు గాను సౌత్‌జోన్ ఉమెన్ ఇంటర్ కాలేజి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని వైస్ ప్రిన్సిపాల్ ప్రభల శ్రీవల్లి, వై.సుధారాణి, ఎ.నాగు తదితరులు అభినందించారు.


రోడ్డు ప్రమాదంలో
ర్యాలి యువకుడి మృతి

కడియం, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): కడియం మండలం వెంకయ్యపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన యువకుడు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. ర్యాలికి చెందిన బందెల రామాంజనేయులు(23)ని ఈ నెల 16వ తేదీ మధ్యాహ్నం అదే గ్రామానికి చెందిన మహేష్ మోటారుసైకిల్‌పై ఎక్కించుకుని ఓ శుభకార్యానికి తీసుకెళ్లాడు. రాత్రి తిరిగి వస్తుండగా రావులపాలెం వైపు వెళుతున్న లారీని ఢీకొనడంతో రామాంజనేయులు దుర్మరణం పాలయ్యాడు. మృతుడి తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ పి.ధనలక్ష్మీప్రసన్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వరద ముంపులోనే
గండిపోశమ్మ ఆలయం



దేవీపట్నం, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): మండలంలో స్వయంభువుగా వెలిసి ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన మాతృశ్రీ గండిపోశమ్మ ఆలయం వరదనీటిలో ఉంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు మండలంలో గోదావరి నది పొంగి ప్రవహించడంతో వరదనీరు చేరి అప్పటి నుంచి ఆలయం వదరలోనే ఉండిపోయింది. గోదావరి తగ్గుముఖం పట్టినప్పటికీ కాఫర్‌డ్యాం బాక్ వాటర్ కారణంగా ఆలయాన్ని వరద వీడలేదు. మరో వారం రోజుల్లో ఆలయ పరిసరాల్లో వరద తగ్గుముఖం పట్టే అవకాశముందని స్థానికులు తెలిపారు.


కల్పవృక్ష వాహన సేవను తిలకిస్తున్న భక్తులు

- భక్తులను కటాక్షించిన వాడపల్లివాసుడు
- శోభాయాత్రగా గోదావరి నదీ జల సంగ్రహణ
- ఘనంగా లక్ష కుంకుమార్చన
- శాస్త్రోక్తంగా చూర్ణోత్సవం
- కల్కి అలంకరణలో అశ్వ వాహనంపై విహరించిన శ్రీవారు
- వాడపల్లిలో 8వ రోజుకు వార్షిక బ్రహ్మోత్సవాలు

కల్పవృక్షంపై దేవదేవుడు

ఆత్రేయపురం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లిలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం వేకువజామున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ఉదయం 9.15 గంటలకు విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పంచామృత మండపారాధన కనుల పండువగా నిర్వహించారు. అనంతరం మేళతాళ, మంగళవాయిద్యాలతో శోభాయాత్రగా గౌతమి గోదావరి వద్దకు వెళ్లి వేదమంత్రాలతో గోదారమ్మకు పూజలు నిర్వహించి నదీ జలసంగ్రహణ జరిపారు. గోదావరి జలాలను తీసుకువచ్చి మహా స్నపనం గావించారు. లక్ష కుంకుమార్చన, ప్రధాన హోమాలు నిర్వహించారు. శ్రీవారు ఉభయ దేవేరులతో కలిసి అశేష భక్తజనం నడుమ కల్పవృక్ష వాహనంపై విహరించారు. సాయంత్రం యాగశాలలో హోమాలు, శ్రీమహాలక్ష్మి మంత్రపూర్వక మహాలక్ష్మి హోమం, నీరాజన మంత్రపుష్పం జరిపారు. వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం ఖండవల్లి రాజేశ్వరప్రసాదాచార్యులు బ్రహ్మత్వంలో వేదపండితులు, అర్చకులు రంగులు చిమ్ముతూ చూర్ణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. రాత్రి 7.01 గంటలకు కల్కి అలంకరణలో శ్రీవారు అశ్వ వాహనంపై అధిరోహించి విద్యుత్ కాంతులు, మేళతాళ మంగళవాయిద్యాలు, భక్తుల గోవిందనామస్మరణ నడుమ మాడవీధుల్లో విహరించారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్, జాయింట్ కలెక్టర్ నిషాంతి, రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ రెడ్డి అనంతకుమారి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, ఆలయ చైర్మన్ ముదునూరి వెంకట్రాజు, ఉప కమిషనరు నల్లం సూర్యచక్రధరరావు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.


గోదావరి జలాలను తీసుకువస్తున్న అర్చకస్వాములు


వసంత మండపంలో కుంకుమార్చన నిర్వహిస్తున్న దృశ్యం


చూర్ణోత్సవంలో సందడి చేస్తున్న ఈవో, సిబ్బంది


అమలాపురం ఎంపీ హరీష్‌మాధుర్‌కి వేదాశీర్వచనం ఇస్తున్న అర్చకస్వాములు


జాయింట్ కలెక్టర్ నిషాంతికి స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఈవో


రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ రెడ్డి అనంతకుమారి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం దంపతులకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఉప కమిషనరు సూర్యచక్రధరరావు

భక్తిశ్రద్ధలతో

సత్యదీక్షల స్వీకరణ


సత్యదీక్షలు స్వీకరించి పూజల్లో పాల్గొన్న దీక్షాపరులు

అన్నవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రత్నగిరివాసుడైన సత్యదేవుడి సన్నిధి శుక్రవారం పసుపుదళంతో శోభసంతరించుకుంది. స్వామివారికి అత్యంత ఇష్టమైన సత్యదీక్షలు స్వీకరించే ప్రత్యేకరోజు కావడంతో అధికసంఖ్యలో భక్తులు సత్యదీక్షలు స్వీకరించారు. అన్నవరం పరిసర ప్రాంతాలు వివిధ ప్రాంతాల్లో సుమారు 3వేలమంది సత్యదీక్షలు స్వీకరించినట్టు అధికారులు తెలిపారు. ప్రతీఏటా ఆశ్వీయుజ మాసంలో వచ్చే మఖనక్షత్రం రోజున ఈ దీక్షలు స్వీకరించి కార్తీక మాసంలో వచ్చే మఖ నక్షత్రంతో సత్యదీక్షావిరమణ జరుగుతుంది. రత్నగిరిపై స్వామివారి వార్షిక కల్యాణమండపంలో దీక్షాపరులు గురుస్వాములు, అర్చకస్వాములు చేతులమీదుగా దీక్షలు స్వీకరించారు. సత్యదీక్షల ప్రచారకర్త నల్లమిల్ల కృష్ణబాబు ఆధ్వర్యంలో జగ్గంపేట, ఏలేశ్వరం, కిర్లంపూడి, ప్రత్తిపాడు మండలలలో సుమారు వెయ్యిమంది సత్యదీక్షలు స్వీకరించారు.

సత్యదేవుడికి జన్మనక్షత్రపూజలు

స్వామి జన్మనక్షత్రం మఖ సందర్భంగా ప్రధానాలయంలో మూలవిరాట్‌లకు పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున 2గంటలకు స్వామి,అమ్మవార్లను సుప్రభాతసేవతో మేల్కొలిపి అభ్యంగనస్నానమాచరింపచేశారు. మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించి పంచామృతాలతో అభిషేకించారు. అనంతరం పట్టువస్త్రాలను ధరింపచేశారు. ప్రత్యేక పుష్పాలంకరణలో స్వామి, అమ్మవార్లు దర్శనమిచ్చారు.


ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

ఘనంగా చండీహోమం

రత్నగిర క్షేత్రరక్షకి వనదుర్గ ఆలయంలో శుక్రవారం చండీహోమం ఘనంగా జరిగింది. ఉదయం 10గంటలకు గణపతిపూజతో అర్చకస్వాములు కార్యక్రమం ప్రారంబించారు. అమ్మవారికి చండీ,సప్తసతి పారాయణలు, మూలమంత్ర జపములు పఠించారు. 11 గంటలకు పవిత్ర హోమగుండంలో సుగంధద్రవ్యాలను అర్పించి పూర్ణాహుతిగా వించారు. చతుర్వేదపండితుల వేదాశీర్వచనాలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా వ్రతాల నిర్వహణ

1.50 లక్షల వ్రతాలు జరుగుతాయని అంచనా : అన్నవరం దేవస్థానం ఈవో

అన్నవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఈనెల 22 నుంచి ప్రారంభంకానున్న కార్తీక మాసం సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి సత్యదేవుడి వ్రతాలు ఆచరించుకునేందుకు విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వ్రతాల నిర్వహణ చేపట్టాలని ఈవో వీర్ల సుబ్బారావు వ్రతపురోహితులను కోరారు. శుక్రవారం వ్రతపురోహితులతో సమావేశమయ్యారు. భక్తుల సందేహాలను విసుగుచెందకుండా నివృత్తి చేయాలని, పర్వదినాలలో దేవస్థానం అందించే సర్క్యులర్‌కు అనుగుణంగా విధులకు పూర్తిగా హాజరుకావాలని, ఆలయఖ్యాతి ఇనుమడింపచేసే విధంగా వ్రతపురోహితులు వ్యవహరించాలని పేర్కొన్నారు. వ్రతపురోహితులకు ఏమైనా సమస్యలుంటే తనవద్దకు తీసుకు రావాలని పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. ఈ ఏడాది సుమారు 1.50 లక్షల వ్రతాలు జరుగుతాయని అంచనా వేస్తున్నామన్నారు. సమావేశంలో కల్యాణబ్రహ్మచామర్తి కన్నబాబు, వ్రతపురోహిత సూపర్‌వైజర్లు వ్రతపురోహిత సంఘ నాయకులు మెకరాల రాజేష్, మల్లాది గురుమూర్తి వ్రత విభాగ అధికారులు ఉన్నారు.


వ్రతపురోహితుల సమావేశంలో పాల్గొన్న ఈవో, వ్రతవిభాగ అధికారులు

సత్యదేవుడికి గవర కార్పొరేషన్ చైర్మన్ పూజలు


వేదాశీర్వచనం పొందుతున్న రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర

అన్నవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధిలో శుక్రవారం రాష్ట్ర గవర కర్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర స్వామిని దర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనాలు అందజేశారు.

24న తెలుగు వర్సిటీ వీసీ బాధ్యతల స్వీకరణ

రాజమహేంద్రవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తొలి వైస్ చాన్సలర్‌గా నియమితులైన డి.మునిరత్నం నాయుడు ఈనెల 24న బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈనెల 22నే రాజమహేంద్రవరం వచ్చే అవకాశం ఉంది. చిత్తూరు జిల్లా దిగుమూర్తివారిపల్లెకు చెందిన నాయుడు 1987 నుంచి 2017 వరకూ ఉమ్మడి తెలుగు విశ్వవిద్యాలయంలో వివిధ హోదాల్లో పనిచేశారు. ప్రాచీన తెలుగు కేంద్రం ప్రాజెక్టు డైరెక్టర్‌గా కూడా పనిచేశారు. ఇన్‌చార్జిగా ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందుకున్న నాయుడు శుక్రవారం విజయవాడలో పెద్దలను కలిశారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగు విశ్వవిద్యాలయానికి పూర్వ వైభవం తీసుకురావడమే తన కర్తవ్యంగా పనిచేస్తానని ఆయన ఆంధ్రజ్యోతికి తెలిపారు.

పోలవరం భూసేకరణ స్పెషల్ కలెక్టర్ బదిలీ

రాజమహేంద్రవరం (ధవళేశ్వరం)లోని పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు(పీఐపీ) భూసేకరణ స్పెషల్ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఎస్‌జీడీసీ సత్తెనపల్లి సరళావందనం బదిలీ అయ్యారు. ఆమెకు ఇంకా పోస్టింగ్ ఇవ్వలేదు. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీకి నేరుగా రిపోర్టు చేయవలసిందిగా ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ ఆదేశించారు. ఆమె స్థానంలో ఎవర్నీ నియమించలేదు.

కాకినాడ ఆర్‌ఎంసీ ఉద్యోగిపై సస్పెన్షన్ వేటు

జీజీహెచ్ (కాకినాడ), అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆస్తిని స్వప్రయోజనానికి వాడుకున్నాడన్న ఆరోపణలు రుజువు కావడంతో కాకినాడ రంగరాయ వైద్య కళాశాల (ఆర్‌ఎంసీ) ఉద్యోగిపై సస్పెన్షన్ వేటు పడింది. వివరాలిలా ఉన్నాయి. కాకినాడ ఆర్‌ఎంసీలో జమేదార్‌గా విధులు నిర్వర్తిస్తున్న కె.రాజేష్‌కుమార్ కళాశాల ప్రాంగణంలోని విలువైన చెట్లను నరికి శానిటేషన్ సూపర్‌వైజర్ కాదా శివయ్య, సెక్యూరిటీ సూపర్‌వైజర్, అలాగే పెస్ట్ కంట్రోల్ వర్కర్ సహకారంతో బయటకు తరలించినట్టు కళాశాల యాజమాన్యానికి ఈ నెల 16న తెలిసింది. అనంతరం ఆర్‌ఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో దీనిపై అడ్మినిస్ట్రేటర్ ఎస్.శ్రీధర్‌ను విచారణాధికారిగా నియమించగా జరిగిన విషయం వాస్తవమని నిర్ధారించి నివేదికను ప్రిన్సిపాల్‌కు అందజేసారు. ఈ నేపథ్యంలో సీసీఏ నింబంధనలను అనుసరించి రాజేష్‌కుమార్‌ను విధుల నుంచి సస్పెండ్ చేసినట్టు డాక్టర్ విష్ణువర్ధన్ తెలిపారు. రాజేష్‌కుమార్‌కు సహకరించిన శానిటరీ, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ ఉద్యోగులను విధుల నుంచి తొలగించవలసిందిగా సంబంధిత కాంట్రాక్టర్ ఏజన్సీలకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. అలాగే బయటకు తరలించిన కలపను స్వాధీనం చేసుకుని అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్ స్వాధీనంలో ఉంచామన్నారు.

కల్తీ టిఫిన్ తిని 20 మందికి అస్వస్థత

ఆలస్యంగా వెలుగులోకి..


అంబాజీపేటలో చికిత్స పొందుతున్న బాధితులు

అంబాజీపేట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మాచవరం గ్రామానికి చెందిన 20 మంది కల్తీ అల్పాహారం తిని అస్వస్థతకు గురయ్యారు. బుధవారం జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వీరంతా అంబాజీపేటలో ఉన్న హోటల్‌లో బుధవారం ఉదయం టిఫిన్ తిని అస్వస్థతకు గురయ్యారు. ఫుడ్‌పాయిజన్ కావడంతో అంబాజీపేట, అమలాపురంలోని పలు ప్రవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మాచవరం గ్రామ పరిధిలోని బెహరవారి అగ్రహారం, అంబేడ్కర్‌నగర్లకు చెందిన 20 మంది స్థానికంగా ఉన్న ఓ బెల్లం తయారీ కేంద్రం, భవన నిర్మాణ పనుల నిమిత్తం వెళ్లారు. అంబాజీపేటలోని ఓ హోటల్ నుంచి బుధవారం ఉదయం తీసుకువచ్చిన టిఫిన్ తిని అస్వస్థతకు గురయ్యారు. స్థానిక ఆర్‌ఎంపీల వద్ద చికిత్స తీసుకున్నారు. అయినప్పటికి వీరోచనాలు, వాంతులు తగ్గకపోవడంతో స్థానికంగా ఉన్న ప్రవేట్ ఆసుపత్రుల్లో చేరారు. ఆసుపత్రిల్లో చికిత్స పొందుతున్న వారిని పి.గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు, ఎస్‌ఐలు చిరంజీవి, శివకృష్ణ పరామర్శించి వివరాలు సేకరించారు.

లారీ ఢీకొని వృద్ధుడి మృతి

శంఖవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడి 16వ నెంబరు జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో బోడ రాంబాబు (75) అక్కడికక్కడే మృతిచెందాడు. అన్నవరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాంబాబు సీతంపేట నుంచి కత్తిపూడి వైపు వెళ్తుండగా అదేదిశగా వెళ్తున్న లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ ఆపకుండా వెళ్లిపోవడంతో స్థానికులు, పోలీసులు వెంబడించి ఆపివేశారు. అన్నవరం ఎస్‌ఐ శ్రీహరిబాబు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

దర్యాప్తు మొదలు..

- రాయవరంలో బాణసంచా పేలుడు ఘటనా స్థలాన్ని పరిశీలించిన ద్విసభ్య కమిటీ బృందం
- ఫోరెన్సిక్ నివేదిక వచ్చిన తరువాత పరిశీలించి న్యాయం చేస్తాం
- పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్, ఐజీ రవికృష్ణల బృందం
- బాధిత కుటుంబాలకు నష్ట పరిహారం అందిస్తాం : సురేష్‌కుమార్ వెల్లడి
- ఘటనాస్థలంలో ఆద్యంతం పరిశీలన.. ఆధారాలు గుర్తింపు
- పర్యటనలో కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్, ఎస్పీ రాహుల్‌మీనా


స్థానిక అధికారులతో మాట్లాడుతున్న దిసభ్య కమిటీ సభ్యుల బృందం

అమలాపురం, మండపేట/రాయవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాయవరంలో ఈనెల 8వ తేదీన బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన ప్రమాద ఘటనపై అన్ని కోణాల నుంచి దర్యాప్తు జరిపి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్టు ద్విసభ్య కమిటీ సభ్యులు స్పష్టంచేశారు. రాయవరంలోని లక్ష్మీ గణపతి ఫైర్‌వర్క్స్‌లో బాణసంచా తయారీకేంద్రంలో జరిగిన భారీ విస్ఫోటనంలో మొత్తం పది మంది మృత్యువాతపడ్డారు. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు ప్రభుత్వం విచారణకు ఆదేశించి ద్విసభ్య కమిటీని నియమించింది. శుక్రవారం పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్, ఈగల్ ఐజీ ఆర్కే. రవికృష్ణతో కూడిన ద్విసభ్య కమిటీ బృందం పేలుడు జరిగిన శ్రీలక్ష్మీగణపతి గ్రాండ్ ఫైర్ వర్క్సను ఆద్యంతం పరిశీలించారు. ఘటనా స్థలాన్ని సందర్శించిన తరువాత స్థానిక నిర్వాహకులు, అధికారులను విచారించారు. రాయవరం ప్రాంతీయ రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, కార్మికశాఖ అధికారులతో కలిసి ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై ద్విసభ్య కమిటీ సభ్యులు సమగ్రంగా విచారణ చేపట్టారు. అనంతరం రాయవరం ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక మీడియాతో వీరు మాట్లాడారు. ఫోరెన్సిక్ నివేదిక రా గానే ఘటన పూర్తి వివరాలు తెలుస్తాయి. అలాగే ప్రమాదంలో మరణించిన పది మంది కుటుంబాలకు ప్రభుత్వ సాయం అందేలా చర్యలు తీసుకుంటామని వారు స్పష్టంచేశారు. ప్రమాదానికి గల కారణాలు, ఘటన జరిగిన వెంటనే నిర్వహించిన ప్రాథమిక విచారణ నివేదికలను పరిశీలించామని వెల్లడించారు. స్థానిక అధికారులు బాణసంచా తయారీ కేంద్రం వద్ద సంబంధిత భద్రతా ప్రమాణాలు, నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా అనే అంశంపై సంయుక్త తనిఖీలు జరిపి తగిన లైసెన్సులు, నోఅబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్‌ఓసీ)లను సెప్టెంబరు నెలలోనే జారీ చేసినట్టు ఆయన పేర్కొన్నారు. అయితే బాణసంచా తయారీ ప్రక్రియలో భద్రతా నిబంధనలు పూర్తిగా పాటించారా లేదా అన్న విషయంలో కొన్ని అనుమానాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక ఘటన సమయంలోను, ఆ తరువాత నెలకొన్న పరిస్థితులపై జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, జిల్లా ఎస్పీ రాహుల్‌మీనా ద్విసభ్య కమిటీ సభ్యులైన సురేష్‌కుమార్, రవికృష్ణకు వివరించారు. ఘటనా స్థలంలో అణువణువునా పరిశీలిన చేశారు. జిల్లా అగ్నిమాపక అధికారి పార్థసారథి, ఆర్డీవో డి.అఖిల, తహశీల్దార్ బి.భాస్కర్, కార్మికశాఖ సహాయ కమిషనర్ టి.నాగలక్ష్మి, పోలీసు సిబ్బంది ఉన్నారు. కాగా ద్విసభ్య కమిటీ పరిశీలన సమయంలో మీడియాతోపాటు ప్రజా సంఘాల ప్రతినిధులను కూడా దూరంగా ఉంచారు. బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించి ఆదుకుంటామని ద్విసభ్య కమిటీ సభ్యులు ఇచ్చిన హామీతో బాధితుల్లో ఒకింత చల్లబడ్డారు. సాయంత్రం 4 గంటల వరకు కమిటీ సభ్యులు అక్కడే ఉండి ఘటనకు దారితీసిన పరిస్థితులపై వివిధ కోణాల్లో విచారణ చేశారు.

విచారణలో.. అనుమతి లేదు!

బాణసంచా పేలుడు ఘటనపై ద్విసభ్య ఉన్నతాధికారులు పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్, ఈగల్ ఐజీ ఆర్కే. రవికృష్ణ రాయవరం ఎండీడీవో కార్యాలయంలో రెండు గంటలపాటు విచారణ నిర్వహించారు. జిల్లా, డివిజన్ అధికారులను మినహా ఎవరినీ అనుమతించలేదు. విచారణ అనంతరం ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తు వేర్వేరుగా అధికారులను కలసి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని అధికారులను కోరారు. అలాగే బాధిత కుటుంబ సభ్యులతోపాటు ప్రజాసంఘాల ప్రతినిధులను కూడా పిలిపించుకుని వారి గోడును అధికారులు విన్నారు. మృతులు కుటుంబాలకు రూ.50 లక్షల వంతున ఆర్థికసాయంతోపాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు.


ఘటనలో కాలిన వస్తువులను పరిశీలిస్తున్న బృందం

మరో బాణసంచా కేంద్రం పరిశీలన

రాష్ట్ర ప్రభుత్వం రాయవరం సంఘటనపై నియమించిన ప్రత్యేక అధికారుల బృందం పేలుడు ప్రదేశానికి సమీపంలో ఉన్న మరో బాణసంచా తయారీ కేంద్రం భవానీ ఫైర్‌వర్క్సను సందర్శించి పరిశీలించింది. వాస్తవానికి పేలుడు తర్వాత భవానీ బాణసంచా తయారీ కేంద్రాన్ని అధికారులు సీజ్ చేశారు. ఇకపై ఈ కేంద్రంలో కూడా బాణసంచా తయారీకి అనుమతి ఇవ్వవద్దని అధికారులు తేల్చిచెప్పారు. కేవలం బాణసంచా విక్రయాలకు మాత్రమే తప్ప తయారీకి అనుమతి లేదని స్పష్టంచేశారు.

త్వరలో బాధితులకు నష్టపరిహారం అందిస్తాం : వేగుళ్ల

రాయవరం బాణసంచాపేలుడు మృతుల కుటుంబాలకు త్వరలోనే నష్టపరిహారం ప్రభుత్వం అందించడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ల జోగేశ్వరరావు తెలిపారు. విచారణ కోసం వచ్చిన ద్విసభ్య అధికారులను కలిసి మాట్లాడడం జరిగిందని, బాధితులకు న్యాయం చేసేందుకు వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

రాత్రికి రాత్రే హైవేపై లారీల మాయం!

అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను పట్టుకున్న రాజానగరం పోలీసులు

రూ.42 లక్షల విలువైన లారీ స్వాధీనం


నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ, సీఐ

రాజానగరం, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): హైవేపై లారీల చోరీకి పాల్పడుతున్న అంతర్‌రాష్ట్ర ముఠాను ఎట్టకేలకు రాజానగరం పోలీసులు పట్టుకున్నారు. కొంతకాలంగా హైవేపై పార్క్ చేసిన లారీలను అపహరించి, రాత్రికి రాత్రే మాయం చేయడమే పనిగా ఎంచుకున్న ఈ ముఠా కోసం పోలీసులు మూడు రాష్ట్రాల్లో గాలించి చివరకు నిందితులను చాకచక్యంగా పట్టుకున్నారు. రాజానగరం పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం విలేకర్ల సమావేశంలో డీఎస్పీ వై.శ్రీకాంత్, సీఐ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్ నిందితుల వివరాలు వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం దివాన్‌చెరువు గ్రామానికి చెందిన అబ్బిరెడ్డి నాగేశ్వరరావు హైవేపై గామన్ బ్రిడ్జ్ రోడ్డులో పాలచర్ల పంచాయతీ పరిధిలో ఏఎన్‌ఆర్ లారీ కాటా పేరున వేబ్రిడ్జ్ నడుపుతున్నాడు. దానిచెంతనే అతడి స్నేహితుడైన మన్యం గణేశ్వరరావు శ్రీకృష్ణా ఇన్ఫ్రా పేరుతో లారీ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసు నిర్వహిస్తున్నాడు. వేబ్రిడ్జ్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో లారీలను పార్కింగ్ చేస్తుంటారు. గతనెల 24న గణేశ్వరరావు తన బంధువుల వివాహం నిమిత్తం హైదరాబాద్ వెళ్తూ తనకు చెందిన నాలుగు టిప్పర్‌లను సదరు ఖాళీ స్థలంలో పార్క్ చేసి తాళాలు నాగేశ్వరరావు ఆఫీసులో ఇచ్చాడు. 26న ఉదయం వేబ్రిడ్జి వద్దకు వచ్చి చూసేసరికి గణేశ్వరరావుకు చెందిన టిప్పర్లలో ఏపీ 39 డబ్ల్యూ 7729 నెంబరు కలిగిన టిప్పర్ కనిపించలేదు. దీంతో నాగేశ్వరరావు రాజానగరం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టారు. సీసీ కెమెరాల ఆధారంగా ముమ్మర గాలింపు చేపట్టిన పోలీసులు ఈనెల 17న కొవ్వూరు మండలం దొమ్మేరు హైవేపై పొదల్లో లారీని స్వాధీనం చేసుకున్నారు. ఈ చోరీ కేసులో రాజస్థాన్ రాష్ట్రంలోని దహోటగావ్, ఖోహ్రీ తాలూకా భత్పూర్ జిల్లాకు చెందిన షౌకత్ అలియాస్ షౌకత్ ఖాన్, శేర్పూర్ గావ్, అల్వార్ జిల్లాకు చెందిన జమాల్ ఖాన్, సోహిల్, హైదరాబాద్‌లోని వనస్థలిపురానికి చెందిన మహ్మద్ ఫసిఉద్దీన్‌ను నిందితులుగా నిర్ధారించి అరెస్టు చేసి కోర్టుకు తరలించామన్నారు. చోరీకి గురైన లారీ విలువ రూ.42 లక్షలు ఉంటుందన్నారు. గతంలో వీరిపై 5 కేసులు ఉన్నాయని తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్‌ఐ ప్రియకుమార్, హెడ్ కానిస్టేబుల్ అమ్మిరాజు, నరేష్ రాజు, సత్య నారాయణ, క్రైం సురేష్, బీవీ రమణను డీఎస్పీ అభినందించారు. కేసు దర్యాప్తు వేగవంతంగా చేపట్టిన డీఎస్పీ,సీఐను ఎస్పీ నరసింహ కిషోర్ అభినందించారు.

కాకినాడ

• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం

డీఈవో సుడిగాలి పర్యటన



తాళ్లరేవు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): డీఈవో పిల్లి రమేష్ మండలంలో శుక్రవారం సుడిగాలి పర్యటన జరిపారు. పటవల, జి.వేమవరం, చొల్లంగిపేట హైస్కూళ్లలో తరగతి గదులను, పరిసరాలను పరిశీలించారు. ఒక పాఠశాలలో స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎంఈవో మంగాయమ్మ, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.



కాకినాడ అర్బన్ తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



పిఠాపురంలో అధికారులకు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



కొత్తపల్లిలో ప్రదర్శన నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడి యత్నానికి నిరసన

కాకినాడ, పిఠాపురం, కొత్తపల్లిల్లో తహసీల్దారు కార్యాలయాల ఎదుట ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ధర్నా

కాకినాడ సిటీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడి యత్నానికి నిరసనగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం కాకినాడ అర్బన్ తహసీల్దారు కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు నల్ల జెండాలతో ధర్నా చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఇన్‌చార్జి నూరిపాక వాసుదేవ రావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి, జిల్లా కో-ఇన్‌చార్జి పసుపులేటి చినబాబు నేతృత్వంలో జరిగిన ధర్నాకు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పలివెల నవీన్ ఆధ్వర్యం వహించారు. అనంతరం ఆర్‌ఐకి వినతిపత్రం సమర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వల్లూరి సత్తిబాబు మాట్లాడుతూ జస్టిస్ గవాయ్‌పై దాడికి యత్నించిన న్యాయవాది రాకేష్‌కిషోర్‌పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పలివెల నవీన్ మాట్లాడుతూ ఈ నెల 28న తలపెట్టిన 'చలో అమరావతి'ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ సీనియర్ నాయకుడు మిరియాల వీరబాబు, కాకినాడ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తాతపూడి దివాకర్, నాయకులు తుమ్మలపల్లి చిన్న, నరుకుర్తి రాజు, మిరియాల కుమార్, పువ్వల భాస్కర్, కొమ్ముకూరి నాగేశ్వరరావు, గబ్బర్, నరుకుర్తి ఫకీర్, దూలపల్లి కృష్ణ, పువ్వల కనకరాజు, మడికి భానుప్రకాష్, నేకూరి ఆనంద్, మందపల్లి బుజ్జి, ఎం.వీరబాబు, జి.అశోక్, మోటుకూరి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురం (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు జరుగుతున్న సమయంలో ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై దాడికి చేసిన ప్రయత్నాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, సీనియర్ జడ్జిలతో స్వతంత్ర విచారణ జరిపించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. తహసీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

కొత్తపల్లి (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడి యత్నాన్ని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కొత్తపల్లిలో నిరసన ర్యాలీ నిర్వహించారు. దాడికి యత్నించిన లాయర్‌పై తక్షణం చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి తహసీల్దారు డీవీ మురళీకృష్ణకు వినతిపత్రం సమర్పించారు. ర్యాలీలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి పసుపులేటి చిన్నబాబు, ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జి వల్లూరి సత్తిబాబు, దేవారపు సురేష్, కింతాడ ఎలీషా, ద్రాక్షారపు చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సామర్లకోట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సామర్లకోట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో అర్బన్ ఫీడర్ల విద్యుత్ వార్షిక మరమ్మతుల్లో భాగంగా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ పెద్దాపురం ఈఈ ఏవీఎస్‌డీఎస్ ప్రభాకర్ వెల్లడించారు. బ్రౌన్‌పేట, కుమ్మరి వీధి, తెలుకుల పుంత, పెన్షన్‌లైన్, తహసీల్దారు కార్యాలయం ఏరియా, ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డు, మెహెర్ కాంప్లెక్స్, ఇస్మాయిల్ నగర్, అంబటివారి తోట, హెడ్ పోస్టాఫీసు, బీఎస్ఎన్ఎల్ కార్యాలయం, బలుసులపేట, సంగీతరావుపేట, కాకినాడ రోడ్డులోని పెద్దాపురం వాటర్ వర్క్స్, సామర్లకోట వాటర్ వర్క్స్, భీమేశ్వరాలయం ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఏడీఈ లక్ష్మీనారాయణ కిరణ్, ఏఈ నాగేశ్వరరావు చెప్పారు.

సామర్లకోట మండలంలోని మాధవపట్నం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని వివిధ ఫీడర్ల వార్షిక మరమ్మతుల్లో భాగంగా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ పెద్దాపురం ఈఈ ఏవీఎస్‌డీఎస్ ప్రభాకర్ తెలిపారు. ఉండూరు ఇండస్ట్రియల్ ఫీడర్, వెంకటకృష్ణరాయపురం, బోయినపూడి, వీకే రాయపురం ఇండస్ట్రియల్ ఏరియా, మామిళ్లదొడ్డి, ఉండూరు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామని ఏడీఈ లక్ష్మీనారాయణకిరణ్, ఏఈ నాగేశ్వరరావు చెప్పారు.

పిఠాపురం (ఆంధ్రజ్యోతి): మోహన్‌నగర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతులు, ట్రీ ట్రిమ్మింగ్ కారణంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ పెద్దాపురం ఈఈ ఏవీఎస్‌డీఎస్ ప్రభాకర్ తెలిపారు. డ్రైవర్స్ కాలనీ, మోహన్‌నగర్, గోర్స రోడ్డు, కొండెవరం రోడ్డు, బాలాజీ గార్డెన్స్, ఏడు కాలువలు ప్రాంతాల్లో ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు.

'ప్రమాదం తర్వాత ప్రతి నిమిషం అమూల్యమైనదే'



ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎస్‌బీ డీఎస్పీ సత్యనారాయణ

కాకినాడ క్రైం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ట్రామా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు శాఖ సహకారంతో మెడికవర్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. దీనిని జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఎస్‌బీ డీఎస్పీ కేవీవీ సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ప్రజల్లో మరింత చైతన్యం తీసుకొస్తాయన్నారు. మెడికవర్ హాస్పటల్స్ అందిస్తున్న వివిధ రకాల వైద్య సేవల గురించి తెలుసుకుని అభినందించారు. ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రమాదం తర్వాత గడిచే ప్రతి నిమిషం అమూల్యమన్నారు. గాయాల తీవ్రత తక్కువగా కనిపించినా అంతర్గత రక్తస్రావం లేదా నరాల గాయాలు ప్రమాదకరమవుతాయన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే ట్రామా-రెడీ ఆసుపత్రులకు తరలించడం ప్రాణ, అవయవ రక్షణల్లో కీలక ప్రక్రియ అన్నారు. గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతను మరోసారి గుర్తు చేస్తూ ప్రమాదం జరిగిన మొదటి గంటలో తీసుకునే వేగవంతమైన వైద్య చర్యలు ఎన్నో ప్రాణాలను కాపాడగలవన్నారు. హైవే ప్రమాదాల్లో ప్రాణాపాయంలో ఉన్నవారికి సీపీఆర్ అనేది ఒక కీలకమైన వైద్య ప్రక్రియ అని, దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో మెడికవర్ కాకినాడ హెడ్ శుభాకరరావు, ఏఆర్ డీఎస్పీ శ్రీహరిరావు, డాక్టర్ మణికంఠ ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహాల్లో స్థితిగతుల పరిశీలన



హాస్టల్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ప్రత్యేకాధికారి సుధాకర్

కార్పొరేషన్ (కాకినాడ), అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): నగర పరిధిలోని 29 వసతిగృహాల్లో మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా, విద్యార్థులు ఎటువంటి ఇబ్బంది పడకుండా చూడాలని కలెక్టర్ షాన్‌మోహన్ ప్రత్యేక చర్యలు ప్రారంభించారు. వసతిగృహాల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు అధికారుల బృందాన్ని నియమించారు. కార్పొరేషన్ ఇన్‌చార్జి కమిషనరు కేటీ సుధాకర్‌ను ప్రత్యేక అధికారిగా నియమించగా... ఆయన పర్యవేక్షణలో బృందం హాస్టళ్లలో స్థితిగతులను అధ్యయనం చేయడం మొదలుపెట్టింది. శుక్రవారం సాంబమూర్తినగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ప్రత్యేక అధికారి సుధాకర్, అర్బన్ తహసీల్దారు జితేంద్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, వాటర్ వర్క్స్ డీఈ డి.లక్ష్మీనారాయణ, శానిటేషన్ సూపర్‌వైజర్ రాంబాబు సందర్శించారు. వంటగది, స్టోర్ రూమ్, బాత్రూమ్, ఆవరణ పరిశుభ్రతలను పరిశీలించారు. ప్రిన్సిపాల్ సత్యవతి విద్యార్థులు ఎదుర్కొంటున్న ఫ్యాన్స్, ట్యూబ్‌లైట్స్, శ్లాబ్ లీకేజీ వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. విద్యార్థులతో కలిసి అధికారులు సహపంక్తి భోజనం చేసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సుధాకర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. డాక్టర్ చోడిపల్లి అవినాష్‌రామ్ పాల్గొన్నారు.

'టెన్త్‌లో నూరు శాతం ఉత్తీర్ణతపై దృష్టి పెట్టాలి'



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో రమేష్

పిఠాపురం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఇప్పటి నుంచే కృషి చేయాలని డీఈవో పి.రమేష్ సూచించారు. పిఠాపురంలో శుక్రవారం విద్యా శాఖ పెద్దాపురం డివిజన్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబరు నెలాఖరుకు సిలబస్ పూర్తి చేయాలన్నారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలించి వెనుకబడిన వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఉత్తీర్ణత శాతం తగ్గితే అందుకు బాధ్యులైన హెచ్‌ఎం, ఉపాధ్యాయులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. స్కూలుకు తరచూ మానివేస్తున్న వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. డీవైఈవో ప్రభాకరశర్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి

జీజీహెచ్ సూపరింటెండెంట్ లావణ్యకుమారి



గర్భిణులు, బాలింతలతో జీజీహెచ్ సూపరింటెండెంట్ లావణ్యకుమారి, వైద్య నిపుణులు

జీజీహెచ్ (కాకినాడ), అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సమాజంలో తగ్గిపోతున్న ఆడపిల్లల నిష్పత్తిని దృష్టిలో ఉంచుకుని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపు మేరకు 'బేటీ బచావో, బేటీ పడావో' నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్యకుమారి ఆధ్వర్యంలో శుక్రవారం గైనిక్ విభాగంలో సేవ్ ద గర్ల్ చైల్డ్ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులకు, ప్రసూతి విభాగంలో ఉన్న మహిళలకు, సిబ్బందికి ఆడపిల్లల ప్రాధాన్యతపై విస్తృతమైన అవగాహన కల్పించారు. సూపరింటెండెంట్ మాట్లాడుతూ ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా ఆడపిల్లల జనన నిష్పత్తి తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఆడపిల్ల పుట్టుకను సంతోషంగా స్వాగతించి ఆమెకు సమాన హక్కులు, గౌరవం, విద్యావకాశాలు ఇవ్వాలన్నారు. సమాజాభివృద్ధి మహిళా సాధికారతతోనే సాధ్యమవుతుందన్నారు. సీఎస్ఆర్ ఎంవో డాక్టర్ మోహర్‌కుమార్, గైనిక్ హెచ్‌వోడీ డాక్టర్ అనురాగమయి, గైనిక్ వైద్య నిపుణులు డాక్టర్ లక్ష్మీకిరణ్, డాక్టర్ గీతారాజేంద్ర, నర్సింగ్ సూపరింటెండెంట్ కల్పనామౌళి పాల్గొన్నారు.



వాకాడ వద్ద ప్రధాన రహదారిపై కూలిన భారీ వృక్షం

వాకాడలో నేలకూలిన భారీ వృక్షం

కరప, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వాకాడ ప్రధాన రహదారిపై శుక్రవారం ఉదయం ఒక భారీ వృక్షం అకస్మాత్తుగా నేలకొరిగింది. నిత్యం రద్దీగా ఉండే కాకినాడ-రామచంద్రపురం మార్గంలో ఈ వృక్షం కూలిపోవడం... ఆ సమయంలో అటుగా ఎవరూ రాకపోకలు సాగించకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. రోడ్డుకిరువైపులా కిలోమీటరు మేర ట్రాఫిక్ స్తంభించడంతో స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులు, వివిధ పనులపై వెళ్లేవారు ఇబ్బందిపడ్డారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, స్థానికులు రంపం మిషన్లతో కొమ్మలను కోసి అడ్డంది తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. రోడ్డుపక్కన పడేసిన భారీ దుంగలను వేళంగికి చెందినవారిగా చెప్తున్న కొంతమంది ట్రాక్టర్‌పై తరలించుకుపోవడం గమనార్హం.

'విద్యార్థులు ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించుకోవాలి'

కాకినాడ రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, మున్సిపల్, కార్పొరేషన్, ప్రైవేట్, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులు తప్పనిసరిగా ఆధార్ బయో మెట్రిక్ అప్‌డేట్ చేయించుకోవాలని డీఈవో పిల్లి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 23 నుంచి 30వ తేదీలోపు నమోదు చేయించుకోవాలని కోరారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా శాఖ అధికారులు, ఉప విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.



సంబరాల్లో ఏర్పాటుచేసిన ఓ స్టాల్‌లో చీరను తిలకిస్తున్న ఎమ్మెల్సీ పద్మశ్రీ

కోకనాడ షాపింగ్ సంబరాల్లో ఎమ్మెల్సీ పద్మశ్రీ

కాకినాడ సిటీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా కలెక్టర్ నేతృత్వంలో దేవాలయం వీధిలోని పైండా చలమయ్య శ్రీనివాస కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న కోకనాడ షాపింగ్ సంబరాలను ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ శుక్రవారం తిలకించారు. జీఎస్టీ తగ్గింపు ధరలను వివరిస్తూ ఏర్పాటు చేసిన గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్ వస్తువులు, చేనేత వస్త్రాల స్టాల్స్‌ను ఆమె సందర్శించారు. వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనరు డి.శ్రీలక్ష్మి, డిప్యూటీ కమిషనరు తోట లలిత, అసిస్టెంట్ కమిషనర్లు కల్యాణి, లక్ష్మీప్రసన్న, వర్షిణి, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనరు జి.పవన్‌కుమార్, అనిశెట్టి స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

బాణసంచా దుకాణాల్లో నిబంధనలు పాటించాలి

ఆర్డీవో శ్రీరమణి

పెద్దాపురం, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): దీపావళి బాణసంచా విక్రయించే దుకాణదారులు నిబంధనలు పాటించాలని ఆర్డీవో కె.శ్రీరమణి కోరారు. పట్టణ పరిధిలో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలను ఆమె గురువారం పరిశీలించారు. అనుమతి లేకుండా షాపులు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దుకాణాల మధ్య మూడు మీటర్ల దూరం ఉండాలని, నీరు, ఇసుక నింపిన బకెట్లు ఉంచాలని, ఫైర్ సేఫ్టీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్డీవో వెంట తహసీల్దారు సీహెచ్‌సీ వెంకటలక్ష్మి వున్నారు.

జిల్లా క్రీడా మైదానంలో వాలీబాల్ ఎంపికలు



వాలీబాల్‌లో తలపడుతున్న క్రీడాకారులు

కార్పొరేషన్ (కాకినాడ), అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కాకినాడ రూరల్ కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ ఎంపికలను శుక్రవారం జిల్లా క్రీడా మైదానంలో నిర్వహించారు. ఎంఈవో-1 టీవీఎస్ రంగారావు, ఎంఈవో-2 శ్రీనివాస్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఎంపికలకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన సుమారు 150 మంది బాలురు, 30 మంది బాలికలు హాజరయ్యారు. వీరిలో 24 మంది బాలురు, 24 మంది బాలికలు డివిజన్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ కె.శ్రీనివాస్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, సెక్రటరీ వి.మాచరరావు, కాకినాడ అర్బన్ మండల స్పోర్ట్స్ ఆర్గనైజర్ కె.పట్టాభిరామ్ పాల్గొన్నారు. ఎంపికలను కాకినాడ రూరల్ మండల స్పోర్ట్స్ ఆర్గనైజర్ ఎం.హరిబాబు పర్యవేక్షించారు. న్యాయనిర్ణేతలుగా ఎన్.శ్రీనివాస్, చార్లెస్, ఉమామహేశ్వరరావు, రామకృష్ణ, ఫిదాహుస్సేన్, పెద్దకాపు (బాలుర విభాగం), రాజు, మంగ, మాధవి, నాగమణి, బేగం (బాలికల విభాగం) వ్యవహరించారు.

ఘనంగా ఆలయ శిఖర కలశ ప్రతిష్ఠ



పూజలో పాల్గొన్న ప్రముఖ సినీ దర్శకుడు బుచ్చిబాబు దంపతులు

పిఠాపురం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రైల్వేస్టేషన్ వద్ద పునర్నిర్మించిన విజయ దుర్గాంబిక అమ్మవారి ఆలయ శిఖర కలశ ప్రతిష్ఠా మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. గణపతి, లక్ష్మీదేవి విగ్రహాలను ప్రతిష్ఠించారు. విశేష పూజలు, హోమాల్లో ప్రముఖ సినీ దర్శకుడు సానా బుచ్చిబాబు-శ్రీదేవి దంపతులతో పాటు రెడ్డెం చరణ్ కుమార్-శాంతి దంపతులు, తూలుగు ఈశ్వరరావు-అరుణ దంపతులు పాల్గొన్నారు. భక్తులు, అధికారులు హాజరయ్యారు. భారీ అన్నప్రసాద వితరణ జరిగింది. ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

పిఠాపురం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం బైపాస్‌లో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మంగాయమ్మరావుపేట నుంచి నరసింగపురం వెళ్తున్న మోటార్‌సైకిల్ భీమ్‌నగర్ సెంటరు వద్దకు వచ్చేసరికి కాకినాడ నుంచి గొల్లప్రోలు వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. పి.అనిల్, దత్తులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని సీతయ్యగారితోటలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం కారణంగా బైపాస్ రోడ్డులో ట్రాఫిక్ స్తంభించింది. పిఠాపురం నుంచి కాకినాడ వైపు వెళ్తున్న వాహనాలు గంటకు పైగా నిలిచిపోవడంతో వాహనచోదకులు ఇబ్బందిపడ్డారు.

అదృశ్యమైన వ్యక్తి బావిలో శవమై తేలాడు

గొల్లప్రోలు రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మూడు వారాల క్రితం అదృశ్యమైన వ్యక్తి బావిలో శవమై కనిపించాడు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామానికి చెందిన ముర్రే రామకృష్ణ (49) సెప్టెంబరు 24వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీనిపై అతని భార్య ఎల్లావతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. గొల్లప్రోలు పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా గ్రామ శివారులోని బావిలో ఛిద్రమైన మృతదేహం ఉన్నట్లు సమాచారం తెలియడంతో ఎల్లావతి, కుటుంబసభ్యులు వెళ్లి చూశారు. మృతదేహానికి ఉన్న షర్టు ఆధారంగా రామకృష్ణగా గుర్తించారు. ప్రమాదవశాత్తు బావిలో పడి మరణించి ఉండవచ్చని భావిస్తున్నారు. అదృశ్యం కేసును అనుమానాస్పద మృతిగా మార్పు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు గొల్లప్రోలు పోలీసులు తెలిపారు.

తాళ్లరేవు పంచాయతీ కార్యదర్శి శంకరనారాయణకు డిప్యూటీ ఎంపీడీవోగా ఉద్యోగోన్నతి



తాళ్లరేవు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): తాళ్లరేవు గ్రామ పంచాయతీ కార్యదర్శి నున్న శంకరనారాయణకు ఉద్యోగోన్నతి లభించింది. కాట్రేనికోన మండల డిప్యూటీ ఎంపీడీవోగా నియమితులైన ఆయన్ను పలువురు అభినందించారు.



'జీఆర్‌టీ గ్రాండ్'లో లడ్డూల తయారీ

కార్పొరేషన్ (కాకినాడ), అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగను పురస్కరించుకుని రామారావుపేటలోని హోటల్ జీఆర్‌టీ గ్రాండ్‌లో శుక్రవారం లడ్డూలను తయారు చేశారు. జనరల్ మేనేజరు శివకిరణ్, ఎల్ఎన్‌టీ మేనేజరు రాజేష్ మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబించేలా ప్రతిఏటా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. నగరానికి చెందిన పలువురు మహిళలు, ప్రముఖులు పాల్గొని బూందీ, జీడిపప్పు, బాదంపప్పు, పిస్తా, ఖర్జూరం, పంచదార పాకం, నేతితో మిక్స్ చేసిన లడ్డూలను తయారుచేశారు. ప్రభాకర్ కన్నన్, ఎగ్జిక్యూటివ్ చెఫ్ వీఎన్ కుమార్, వైశాలి, ప్రమీల, కవిత, ధనలక్ష్మి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌కు 29 అర్జీలు

సామర్లకోట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కొప్పవరంలోని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన 26వ ప్రజా దర్బార్‌కు జిల్లా నలుమూలల అర్జీదారులు తరలివచ్చారు. పలు అంశాలకు చెంది 29 వినతులు అందాయని క్యాంపు కార్యాలయ ఇన్చార్జి మేకా లక్ష్మణమూర్తి వెల్లడించారు. 11 సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా మిగిలిన వాటిని పరిష్కారం నిమిత్తం ఆయా శాఖల అధికారులకు పంపారు. టీడీపీ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, చప్పిడి వెంకటేశ్వరరావు, ముత్యాల అనిల్, జున్నూరు బాబ్జీ, సిరియాల కొండబాబు, పాలిక సతీష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మేథోమథన సదస్సు

కాకినాడ సిటీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కాకినాడ పాత బస్టాండ్ ఏరియాలోని అంబేడ్కర్ భవన్‌లో శనివారం ఉదయం 11 గంటలకు మేథోమథన సదస్సు నిర్వహిస్తున్నట్టు జై భీమ్‌రావు భారత్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ ఏనుగుపల్లి కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన వక్తగా హైకోర్టు న్యాయవాది జడ శ్రావణకుమార్ విచ్చేస్తారన్నారు.

చిత్రజ్యోతి
★ SINCE 1965 ★

పంచాయతీ సెక్రటరీ



వింటేజ్ కపుల్ శివాజీ, లయ మరోసారి కలసి నటిస్తున్న చిత్రం నిర్మాణదశలో ఉంది. ఈటీవీ విన్‌తో కలసి శివాజీ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఆయన పంచాయతీ సెక్రటరీ శ్రీరామ్‌గా నటిస్తున్నారు. దీపావళి పండగ సందర్భంగా ఈ చిత్రం నుంచి శివాజీ లుక్ విడుదల చేశారు. తన కుటుంబంతో కలసి దీపావళి పండగ సెలబ్రేట్ చేసుకోవడానికి పటాసులు తీసుకెళుతున్న లుక్ అది. అన్యాయాన్ని సహించని వ్యక్తిగా, నిజాయతీపరుడిగా శివాజీ ఇందులో నటిస్తున్నారు. భార్యాబిడ్డలే అతని ప్రపంచం, వాళ్ల కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా వెనుకాడని వ్యక్తి పాత్రలో శివాజీ అభినయం ఆసక్తికరంగా ఉంటుందని దర్శకుడు సుధీర్ శ్రీరామ్ చెప్పారు. చిత్రం టైటిల్, ఇతర విశేషాలు త్వరలో వెల్లడిస్తామన్నారు. అలీ, ధనరాజ్, ప్రిన్స్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్ తదితరులు ఈ చిత్రంలో నటిస్తున్నారు.

వంద శాతం హిట్ కొడతాం



సుధీర్ బాబు

సుధీర్ బాబు ప్రధాన పాత్రధారునిగా దర్శక ద్వయం వెంకటేశ్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ తెరకెక్కిస్తోన్న చిత్రం 'జటాధర'. ఈ సినిమా ద్వారా బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్‌కు మంచి స్పందన లభిస్తోంది. తాజాగా ప్రిన్స్ మహేశ్‌బాబు సోషల్ మీడియా వేదికగా ట్రైలర్ రిలీజ్ చేశారు. ట్రైలర్‌లో భూత పిశాచాలు, శాపగ్రస్త ఆలయాలు, ఆధ్యాత్మిక యుద్ధాలను కళ్లు తిప్పుకోలేని విధంగా చూపించారు. సుధీర్ బాబు నేలపై ఉన్న రక్తం తాగుతూ తపస్సులోకి వెళ్లే సన్నివేశం ఒళ్లు జలదరింపజేస్తుంది. భయానక సన్నివేశాలతో పాటు భారతీయ పురాణ వైభవాన్ని కూడా అద్భుతంగా తెరకెక్కించారు. అనంతరం నిర్వహించిన వేడుకలో హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ 'ఈ సినిమాలో అద్భుతమైన కథ ఉంది. అంతకు మించిన భావోద్వేగాలుంటాయి. ధన పిశాచి పాత్రలో సోనాక్షి సిన్హా అదరగొట్టారు. ప్రేక్షకుల డబ్బులకు విలువ ఇచ్చినప్పుడు సినిమా వంద శాతం విజయం సాధిస్తుంది. 'జటాధర' కూడా వంద శాతం హిట్ కొడుతుంది. నవంబరు 7న కుటుంబ సభ్యులందర్నీ సినిమాకు తీసుకెళ్లండి' అని అన్నారు. నటి శిల్పా శిరోద్కర్ మాట్లాడుతూ 'చాలా రోజుల తర్వాత 'జటాధర'తో తెలుగులో నటించడం చాలా ఆనందంగా ఉంది' అని

విజయం సాధించాం



సిద్ధు జొన్నలగడ్డ

"'తెలుసు కదా' సినిమా చేయాలని అనుకున్నప్పుడు నా మనసులో ఒక భయం ఉండేది. ఆ భయం యాక్టర్‌గా కాదు రైటర్‌గా. ప్రతీ సన్నివేశంలో పంచులు లేకుండా ప్రేక్షకుల్ని మెప్పించగలమా అనే సందేహం ఉండేది. ఈ రోజు ఆ భయం పోయింది. థియేటర్ల ఎదుట హౌస్‌ఫుల్ బోర్డులు చూస్తుంటే మేము విజయం సాధించామనే ఆనందం కలిగింది. సినిమాకు అన్ని చోట్ల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని అన్నారు హీరో సిద్ధు జొన్నలగడ్డ. ఆయన కథానాయకుడిగా నీరజ కోన తెరకెక్కించిన చిత్రం 'తెలుసు కదా'. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బేనర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఈ సందర్భంగా చిత్రబృందం ప్రెస్ మీట్ నిర్వహించింది. చిత్ర దర్శకురాలు నీరజ కోన మాట్లాడుతూ 'సినిమాకు వస్తున్న స్పందనను చూస్తుంటే చాలా ఎమోషనల్‌గా ఉంది. చిత్ర కథలో మేము కనెక్ట్ అయిన పాయింట్‌తో ప్రేక్షకులు కూడా అంతే అద్భుతంగా కనెక్ట్ అయ్యారు. మా నిర్మాతలు విశ్వ గారు, కృతి గారు, హీరో సిద్ధు, హీరోయిన్లు రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి, చిత్ర బృందం మొత్తానికి కృతజ్ఞతలు' అని అన్నారు. నటుడు వైవా హర్ష మాట్లాడుతూ 'మా చిత్రాన్ని విజయవంతం చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని చెప్పారు.



అనుబంధాలను ఆవిష్కరించే చిత్రం

'నేను నటించే సినిమాలు చాలా బావుంటాయి అనే ఇమేజ్‌ను ప్రేక్షకుల దగ్గర తెచ్చుకోవాలనేదే నా ప్రయత్నం. అది 'కె-ర్యాంప్' చిత్రంతో పూర్తిగా నెరవేరుతుందనే నమ్మకం ఉంది. కుటుంబ అనుబంధాలను తెరపై గొప్పగా ఆవిష్కరించే చిత్రమిది' అని కిరణ్ అబ్బవరం అన్నారు. ఆయన కథానాయకుడిగా జైన్స్ నాని దర్శకత్వం వహించిన చిత్రం 'కె-ర్యాంప్'. రాజేశ్ దండా, శివ బొమ్మక్ నిర్మించారు. నేడు ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా శుక్రవారం చిత్రబృందం మీడియాతో ముచ్చటించింది. జైన్స్ నాని మాట్లాడుతూ 'మా సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే ప్రచార చిత్రాలతో మంచి ఆసక్తి ఏర్పడింది. ఈ సినిమాలో డైలాగ్స్ ప్రేక్షకులకు బాగా నచ్చాయి. వాటిని ప్రేక్షకులు చెబుతుంటే చాలా సంతోషంగా అనిపించింది. ప్రథమార్థంలో ప్రేమకథ, ద్వితీయార్థంలో కుటుంబ అనుబంధాలు, భావోద్వేగాలు ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటాయి' అని చెప్పారు.

సందేశాత్మకం

జాతీయ అవార్డు గ్రహీత నరసింహ నంది దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ప్రభుత్వ సారాయి దుకాణం'. దైవ నరేశ్ గౌడ, పరిగి స్రవంతి మల్లిక్ నిర్మిస్తున్నారు. చిత్రబృందం ఇటీవలే టీజర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ 'మా సినిమా ప్రచార చిత్రాలకు చక్కని స్పందన వచ్చింది. కథానుసారం తెలంగాణ యాసలో కొన్ని పాత్రలు పలికిన సంభాషణలను కొందరు విమర్శించారు, కానీ సినిమా ఎవరినీ కించపరిచేలా ఉండదు. సందేశాత్మకంగా ఉంటుంది' అని చెప్పారు. త్వరలో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని దర్శకుడు తెలిపారు.





రక్తంతో తయారు చేసిన ఎమ్మెల్యే చిత్రం

రక్తంతో ఎమ్మెల్యే నెహ్రూ చిత్రం

జగ్గంపేట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని గోకవరం మండలం రంపయర్రంపాలెనికి చెందిన టీడీపీ నాయకుడు ఉంగరాల గణేష్ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా తన రక్తంతో చిత్రం వేయించి దానిని ఫోటోఫ్రేమ్‌గా తయారు చేయించారు. దీనిని నెహ్రూకు శనివారం అందజేస్తానని తెలిపారు.

'ఆదిత్య'లో శిక్షణ తరగతులు

గండేపల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సూరంపాలెంలోని ఆదిత్య విశ్వవిద్యాలయంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈట్యాబ్స్ ఉపయోగించి నిర్మాణం విశ్లేషణ అనే అంశంపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించినట్టు డిప్యూటీ ప్రో చాన్సలర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బిజినెస్ ప్లానర్స్ ప్రైవేట్ లిమిటెడ్ లోని స్ట్రక్చరల్ ఇంజనీర్ మోహన్ బలగ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. విద్యార్థులు ఈట్యాబ్స్ సాఫ్ట్‌వేర్‌పై ఆచరణాత్మక శిక్షణ పొందారు. ఆదిత్య యూనివర్సిటీ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్(ఇఇఇ) విభాగంలో డిజైన్ అండ్ సిమ్యులేషన్ ఆఫ్ పవర్ ఎలక్ట్రానిక్ సర్క్యూట్స్‌పై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఎస్ఐటి డీన్ రిసోర్సు పర్సన్ డాక్టర్ ఎన్.జయరామ్ విద్యార్థులకు పవర్ ఎలక్ట్రానిక్స్ సర్క్యూట్ డిజైన్, సిమ్యులేషన్‌పై విలువైన సమాచారం, సూచనలు ఇచ్చారు. అడ్వాన్స్ డిజిటల్ అండ్ ఓరియెంటేషన్ ఆన్ ది సెమీకండక్టర్ ఇండస్ట్రీ అనే అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో రిసోర్సు పర్సన్ సీహెచ్ హేమంత్ సెమి కండక్టర్ ఇండస్ట్రీలో ఉండే ఉద్యోగ అవకాశాలపై వివరించారు.

హైస్కూల్ ప్లే గ్రౌండ్ అభివృద్ధికి సాయం

గండేపల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని యల్లమిల్లి గ్రామంలో హైస్కూల్ ప్లే గ్రౌండ్ పిల్లల ఆడుకోవడానికి అనువుగా లేకపోవడంతో టీడీపీ గ్రామ అధ్యక్షుడు సుంకవిల్లి వీరవెంకటసత్యనారాయణ (యల్లమిల్లి సీఎం) రూ.20వేలు ఖర్చుపెట్టి ఆట స్థలాన్ని అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చారు. దేవిశెట్టి బాబ్జి తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

● తుని ఎమ్మెల్యే యనమల దివ్య



అల్లిపూడి ప్రజాదర్బార్‌లో సమస్యలు వింటున్న ఎమ్మెల్యే దివ్య

కోటనందూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తుని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యనమల దివ్య అన్నారు. శుక్రవారం మండలంలోని అల్లిపూడి గ్రామంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ప్రతీ సమస్యను తక్షణం పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలుచేస్తామన్నారు. ఇప్పటికే గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించామన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, మార్కెట్‌యార్డు చైర్మన్ అంకంరెడ్డి రమేష్, టీడీపీ మండలాధ్యక్షుడు పోతల సూరిబాబు, మాజీ ఎంపీటీసీ రుత్తల శ్రీనివాస్, అంకంరెడ్డి గోపి, లోవ దేవస్థానం మాజీ చైర్మన్ గొర్లి అచ్చియ్యనాయుడు, భాస్కర్‌రావు, సొసైటీ అధ్యక్షుడు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల నిరసన



ఏలేశ్వరంలో తహశీల్దార్‌కు వినతపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఏలేశ్వరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌పై దాడియత్నాన్ని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన తెలియజేశారు. శుక్రవారం అనంతారపు రాజు నేతృత్వంలో ఏలే శ్వరం తహశీల్దార్ కార్యాలయం వద్ద నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని తహశీల్దార్ కుశరాజుకు వినతిప్రతం అందజేశారు. వంగలపూడి నాగబాబు, మసిరపు నాగేశ్వరరావు, పలివెల దొరబాబు, జొన్నాడ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

జగ్గంపేట,(ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌పై జరిగిన దాడి యత్నాన్ని ఖండిస్తూ జగ్గంపేటలో ఎంఎస్పీ ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన చేపట్టారు. నియోజకవర్గ ఎంఎస్పీఇన్‌చార్జి దూలపల్లి వెంకటరమణ, జగంపేట టౌన్ అధ్యక్షుడు కొత్తపల్లి మోహన్‌రావు, నాయకులు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఎంఎల్ఎఫ్ జాతీయ అధికార ప్రతి నిధి కొత్తపల్లి ప్రసాద్, ఎంఈఎఫ్ జాతీయ కోశాధికారి దారపల్లి సుబ్బారావు, ఎంఎల్ఎఫ్ ఉమ్మడిజిల్లా అధ్యక్షుడు గడ్డం చిట్టిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సర్వీసు రూల్స్ సక్రమంగా పాటించాలి



సమావేశంలో ప్రసంగిస్తున్న సీనియర్ జిల్లా నాయకుడు ప్రసాదరావు

ప్రత్తిపాడు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో నూతనంగా విధుల్లో చేసిన ఉపాధ్యాయులు సర్వీసురూల్స్ సక్రమంగా పాటించాలని యూటీఎఫ్ నాయకుడు ఐ.ప్రసాదరావు కోరారు. ఎంఈవో కార్యాలయం వద్ద గల ఎంఆర్‌సీ సెంటర్‌లో శుక్రవారం మండలంలోని నూతన ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు. నూతన ఉపాధ్యాయులు తమ ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని, పాఠశాలలో ఎన్‌రోల్‌మెంట్ తప్పనిసరిగా పూర్తి చేసి ఉద్యోగ బాధ్యతలు కాపాడుకోవాలని సూచించారు. సర్వీసు నిబంధనలు, సెలవు నిబంధనలు అంశాలను నూతన ఉపాధ్యాయులకు ఆయన వివరించారు. యూటీఎఫ్ మండలాధ్యక్షుడు కోడి శ్రీనివాసరావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు బీవీ రమణ, ప్రధాన కార్యదర్శి డి.రాజబాబు, నాయకులు రామలింగేశ్వరరావు, జి.ప్రసాదరావు పాల్గొన్నారు.

దీపావళి సామగ్రి విక్రయానికి అనుమతి తప్పనిసరి

● సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్

రంపచోడవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): దీపావళి సామగ్రి అమ్మేవారు ఆయా మండలాల తహశీల్దార్లతో అనుమతులు తప్పనిసరిగా పొందాలని సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ అన్నారు. శుక్రవారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో రంపచోడవరం, చింతూరు డివిజన్లలోని తహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఎస్ఐలు, అగ్నిమాపకశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: దీపావళి సామగ్రి విక్రయదారులు విధిగా అనుమతి పొందాలని చింతూరు సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ఎటపాక: బాణసంచా అమ్మకాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎటపాక సీఐ ఎం. కన్నపరాజు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన సమావేశంలో మాట్లాడారు.

చట్టాలు, భద్రతపై అవగాహన ఉండాలి

చింతూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రతి బాలిక చట్టాలు, భద్రతపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో శ్రీనివాస్‌దొర, ఐసీడీఎస్‌పీవో జయలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం చింతూరు ఆశ్రమ బాలికల పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, ఐసీడీఎస్ పీవో పలు అంశాలపై బాలికలకు అవగాహన కల్పించారు. ఆయా పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు.

ప్రకృతి సేద్యమే మేలు

చింతూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రైతు ప్రకృతి సాగువైపు దృష్టి మరల్చేలా కృషి చేయాలని ఏపీ రైతు సాధికారిక సంస్థ డైరెక్టర్ టీ. బాబూరావు నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం చింతూరులో నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ సిబ్బంది డివిజన్ స్థాయి సమావేశంలో పాల్గొని పలు అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీపీఎం భాస్కర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్‌పై అవగాహన

రంపచోడవరం, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి): పేద, బడుగు, బలహీన వర్గాలకు 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్'తో ఎంతో మేలు జరిగిందని ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఏడు మండలాల స్వయం సహాయక మహిళా సంఘాలు, వర్తక సంఘాలు, వివిధ శాఖల అధికారులకు 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్'పై అవగాహన కల్పించారు. తొలుత రాజమహేంద్రవరం వాస్తవ్యులు విభూతి లోవరాజు, వి.రాంప్రసాద్, వి.రాఘురాం బుర్రకథ ద్వారా జీఎస్టీ గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఏపీవో(జీ) డీఎస్పీ రమణ, డిప్యూటీ డైరక్టర్ షరీఫ్, అసిస్టెంట్ డైరక్టర్ కె.రామ్మోహన్‌రావు, ఎంపీడీవో వై.రాజబాబు, ఏవో పి.జయంతి, డీటీ స్వామి, ఏడు మండలాల మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడీటీచర్లు, వర్తకసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

సరైన సమయానికి రాని ఉద్యోగులు

రాజవొమ్మంగి అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): దూసరపాము సచివాలయంలో శుక్రవారం ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. ఉదయం 11.30 గంటలకు వరకు కూడా సచివాలయ సిబ్బంది ఎవరూ రాకపోవడంపై గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎంపీడీవో యాదగిరేశ్వరావును వివరణ కోరగా, పంచాయతీ కార్యదర్శి సమయానికి హాజరవ్వరని, ఫోన్లు కూడా లిఫ్ట్ చేయరని తెలిపారు.

25లోపు ఈ పంట నమోదు చేసుకోవాలి

● ఏవో సీహెచ్ దేవి

కూనవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రైతులు తాము పండించిన పంట పూర్తి వివరాలను ఈనెల 25వ తేదీలోపు ఈ నమోదు చేసుకోవాలని ఏవో సీహెచ్ దేవి తెలిపారు. ఇందుకు గాను రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కొండ్రాజుపేట, శబరికొత్తగూడెంలో పంట నమోదు రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, తదితరులు ఉన్నారు.

సీఎం గారూ ... డొంకరాయిని మండల కేంద్రం చేయండి



మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎదుట డొంకరాయి పంచాయతీ ప్రజలు

చింతూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సీఎం గారూ.. చింతూరు డివిజన్‌లోని డొంకరాయి గ్రామ పంచాయతీని మండల కేంద్రంగా తీర్చిదిద్దండి అంటూ డొంకరాయి గ్రామ పంచాయతీ ప్రజలు కోరుతున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం డొంకరాయి పంచాయతీ పరిదిలోని 29 గ్రామాలకు చెందిన ప్రజలు మంగళగిరి తరలివెళ్లి టీడీపీ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శించారు. ప్రస్తుతం గుర్తేడు ప్రత్యేక మండలం చేస్తూ ప్రకటించిన క్రమంలోనే, మాకు కూడా డొంకరాయిని మండల కేంద్రం చేయాలని కోరారు. 2017 లో టీడీపీ పెద్దలు డొంకరాయిని మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు ఇక్కడి ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఆ మేరకు లిఖిత పూర్వక హామీ కూడా ఇచ్చారన్నారు. ఈ క్రమంలో టీడీపీ నాయకులు వర్ల రామయ్య, అశోక్ బాబును వారు కలిసి తమ ఆవేదన చెప్పుకున్నారు. శనివారం నేరుగా సీఎం చంద్రబాబును కలిసి వివరించేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. ఆ మేరకు ప్రయత్నాలు చేస్తున్నారు.

నిరుపయోగ రూమ్‌ల పునరుద్ధరణ

మోతుగూడెం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): చింతూరు డివిజన్‌లో ఉన్న మోతుగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఐదు రూములను సమారిటన్స్ ఫర్ ది నేషన్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పునరుద్ధరించారు. ఈ రూములు ఇంతకు ముందు నిరుపయోగంలో ఉండగా, రూ. 1.4 లక్షల వ్యయంతో పునరుద్ధరించబడ్డాయి. పీవో శుభం నొక్వాల్ అనుమతితో జరిగింది. గదులను జిల్లా ఉప వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి. పుల్లయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో సమారిటన్స్ ఫర్ ది నేషన్ సంస్థ వ్యవస్థాపకుడు శ్రీరామ్ కుమార్, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ గణపతి ఆలయంలో మహాన్నదానం

మోతుగూడెం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): శ్రీ లక్ష్మీగణపతి ఆలయంలో దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహాన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి చీరలను వేలం నిర్వహించారు. ఏపీఎస్జీవో చీఫ్ ఇంజనీర్ రాజారావు, ఎస్ఈ చిన కామేశ్వరరావు, డీఈలు బాలకృష్ణ, వరప్రసాద్, ఎస్ఏవో వరప్రసాద్, ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులుపాల్గొన్నారు.

50 పోషకాహార కిట్లు పంపిణీ

వై.రామవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఐసీఏఆర్ జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధన సంస్థ (రాజమండ్రి) ఆధ్వర్యంలో శుక్రవారం యర్రంరెడ్డి పాలెం పంచాయతీ నువ్వుగంటిపాలెంలో గిరిజన ఉప ప్రణాళికపై అవగాహన సదస్సు నిర్వహించారు. గిరిజన మహిళల్లో పోషక లోపాలు, సమతుల్య ఆహారం ఆవశ్యకతపై డాక్టర్ కె.సుమన్ కల్యాణి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ మహిళలకు రూ.1500 విలువ చేసే 50 పోషకాహార కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ వైద్యులు పూర్ణబిందు, హేమ, కృష్ణకుమారి, పంచాయతీ కార్యదర్శి రామూల్ సత్యానంద రెడ్డి, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్ రాజారావుకి వినతి

మోతుగూడెం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): లోయర్ సీలేరు ఏపీ జెన్కో చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో పని చేస్తున్న కాంటాక్ట్ కార్మికులు వారి సమస్యలపై శుక్రవారం సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్ రాజారావుకి అందజేశారు. రాష్ట్ర స్థగుల్ కమిటీ పిలుపు మేరకు కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేస్తూ నేరుగా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సోకిలేరు వాగులో గుర్తు తెలియని మృతదేహం

మోతుగూడెం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): అల్లూరి జిల్లా చింతూరు మండలం చదలవాడ పంచాయతీ పరిధిలోని తులసిపాక గ్రామ శివారు ప్రాంతంలోని సోకిలేరు వాగులో గుర్తుతెలియని మృతదేహాన్ని చింతూరు పోలీసులు గుర్తించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం... తులసిపాక సమీపంలోని సోకిలేరు వాగు వద్ద మృతదేహం ఉన్నట్టు సమాచారం రావడంతో ఘటన స్థలానికి వెళ్లి కుళ్లిపోయిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని గుర్తించారు. సుమారు 10 నుంచి 15 రోజుల క్రితం మృతి చెందినట్టు తెలుస్తుందని .. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

సాగులో యాజమాన్య పద్ధతులపై శిక్షణ



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

జగ్గంపేట, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): గర్రపాలెం, బలభద్రపురం గ్రామంలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మామిడి, జీడిమామిడి, కూరగాయల సాగులో యాజమాన్య పద్ధతులపై మండల ఉద్యాన అధికారి ఎ.వల్లి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. క్రిషి విజ్ఞాన కేంద్రం కలవచర్ల శాస్త్రవేత ఎన్‌వి.రఘునందన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జీడీ, మామిడిలో సమగ్ర ఎరువుల యాజమాన్యం, కత్తిరింపులు, సమగ్ర సస్య రక్షణ వంటి చర్యలు చెప్ప టట్టినట్లయితే నాణ్యమైన పంట దిగుబడులు పొం దవచ్చని తెలిపారు. తోటలు పరిశీలించి ఎరువులు, కొమ్మల కత్తిరింపులు ఏ విధంగా చేయాలో వివరించారు. మామిడిలో తేనె మంచు పురుగు, పండు ఈగ, భూజు, పక్షి కన్ను తెగులు వివిధ పూత దశలో చేపట్టవలసిన నివారణ చర్యలు వివరించారు. గ్రామ పెద్దలు మరోతి కృష్ణ, ఎర్ర పర మేశ్వరావు, కట్టమూరి రామకృష్ణ, రైతులు, ఉద్యాన సహాయకులు, పామ్ ఆయిల్ సిబ్బంది పాల్గొన్నారు.

బాలికల విద్యాలయాన్ని పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్



విద్యార్థులతో భోజనం చేస్తున్న డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు

శంఖవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): శంఖవరంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిప్యూటీ కలెక్టర్ ఎ. శ్రీనివాసరావు పరిశీలించారు. గదులు, డార్మెటోరిస్, మరుగుదొడ్లు, వంటగది, డైనింగ్ రూమ్‌లను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మెడిషన్, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి వారితో కలిసి భోజ నం చేశారు. అన్ని తరగ తులకు వెళ్లి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధిం చాలన్నారు. విద్యాల యానికి కావలసిన సౌకర్యాలపై ప్రిన్సిపాల్‌ని అడిగి తెలు సుకున్నారు. ఆయన వెంట తహశీల్దార్ ఎ.తాతారావు, డిప్యూటి ఎంపీడీవో వై.నాగలక్ష్మి పాల్గొన్నారు. పెదమల్లాపురం గిరిజన ఆశ్రమ పాఠశాలలో కూడా శ్రీనివాసరావు తనిఖీ నిర్వహించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

ఆసుపత్రిలో టీబీ జిల్లా అధికారి తనిఖీలు



ఆసుపత్రిలో తనిఖీలు నిర్వహిస్తున్న జిల్లా టీబీ అధికారి

ప్రత్తిపాడు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రత్తి పాడుకమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో జిల్లా టీబీ అధికారి సీహెచ్ చల మయ్య శుక్రవారం ఆక స్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని టీబీ, ఎయిడ్స్, క్షయ ఇతర వ్యాధులకు నమోదవుతున్న కేసులు, తీసుకుంటున్న చర్యలు ఆయన పరిశీలించారు. ల్యాబ్, ఆర్‌టీసీపీ, ఐయూవీసీ సెంటర్ల ను కూడా ఆయన పరిశీలించి రోజూ నిర్వహించే టెస్టులపై ఆరా తీశారు. గత నెలలో 763హెచ్‌ఐవీ టెస్టులు నిర్వహించి వాటిలో నలుగురికి పాజిటివ్ గుర్తించినట్టు సిబ్బంది తెలిపారు. టీబీ వ్యాధి గ్రస్తులకు అందించే మందుల సరఫరాను కూడా ఆయన సూపరింటిండెంట్ డాక్టర్ సౌమ్య మైఖేల్‌ను అడిగి తెలుసుకు న్నారు. ఆసుపత్రిలో లింక్ పీఆర్టీ, ఏఆర్టీ సెంటర్‌గా అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని చలమయ్య తెలిపారు.

సీఐటీయూ నూతన కమిటీ నియామకం



సీఐటీయూ నూతన కమిటీతో జిల్లా అధ్యక్షుడు శేషబాబ్జి

తునిరూరల్, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): తునిలో 15మంది సభ్యులతో సీఐటీయూ మండల కమిటీ నియమకం శుక్రవారం జరిగింది. కన్వీనర్‌గా నక్కెళ్ళ శ్రీనివాస్, కోకన్వీనర్‌గా వై.ధనలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముఖ్యఅతిథిగా సీఐటీయూ కాకినాడ జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి హాజరయ్యారు. ఏ రంగంలో పనిచేసిన కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని నూతన కమిటీ తీర్మానం ప్రవేశపెట్టగా సభ్యులు బలపరిచారు.

'శ్రీప్రకాష్'లో రేపు ధన్వంతరి జయంతి

హాజరుకానున్న చాగంటి కోటేశ్వరరావు

తుని రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): శ్రీప్రకాష్ ఆయుర్వేద ఆసుపత్రి నందు ఈనెల 19న ధన్వంతరి జయంతి నిర్వహించేందుకు శ్రీ ప్రకాష్ యాజమాన్యం ఏర్పాట్లు చేస్తుంది. శ్రీ ప్రకాష్ ఆయుష్ చారిట బుల్ అండ్ రీసెర్చ్ ట్రస్టు ఆధ్వర్యంలో హోమం నిర్వహించనున్నారు. ప్రముఖ ఆయుర్వేద వైద్యు లు కన్నాలయం గోపాలన్ రవీంద్రన్‌ను ప్రముఖ ప్రవచన కర్త ఆధ్యాత్మిక వేత్త చాగంటి కోటేశ్వరరావు చేతులమీ దుగా సన్మానించనున్నట్టు ట్రస్టు సభ్యులు సీహెచ్‌వీకే నరసింహారావు తెలిపారు. సుమారు 2వేల మంది విద్యార్థులతో విష్ణు సహస్ర నామ పారాయణం నిర్వహిస్తామని, ఇందులో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భాగస్వామ్యాన్ని ఆహ్వానించినట్లు తెలిపారు.

రాష్ట్ర వినియోగదారుల మానవహక్కుల రక్షణ ఫోరం ఉపాధ్యక్షురాలిగా శేషకుమారి



ప్రత్తిపాడు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ అండ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురా లిగా కొట్టేటి నాగ శేష కుమారిని నియమించినట్లు సంస్థ రాష్ట్ర అధ్యక్షులు నగళ్ళ ఉదయ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలు ప్రతిపాడులో ఉన్న శేష కుమారికి శుక్రవారం అందాయి.

ఎంపీపీ పుట్టినరోజు వేడుక

కిర్లంపూడి, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ కార్యాల యంలో శుక్రవారం ఎంపీపీ తోట రవి పుట్టినరోజు వేడుకలు నిర్వహిం చారు. ఎంపీపీకి అధికారులు, ప్రజాప్రతినిధులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తోట గాంధీ, తూము కుమార్ కుర్ల చినబాబు తదితరులు పాల్గొన్నారు.

జీవన ఎరువుల వినియోగం పెంచాలి


ప్రత్తిపాడు,అక్టోబరు17(ఆంధ్రజ్యోతి):జీవనఎరువుల వినియోగం పెంచా లని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఏరువాక కేంద్రం సమన్వయ కర్త ఎ.సీతారామశర్మ తెలిపారు. మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం జీవన ఎరువులపై రైతులకు అవగాహన క ల్పించారు. జనుము, జీలుగ, పిల్లి పెసర, అలసంద వంటి పచ్చిరొట్ట ఎరు వులు పొలాలను సారవంతం చేస్తాయని తెలిపారు. అజోస్పిరిల్లాం, పాస్ఫో బ్యాక్టీరియా, పొటాష్ రిలీజింగ్ బ్యాక్టీరియా ఉపయోగాలు, వాడే విధా నాలు, వాటి ఆవశ్యకతలను శర్మ వివరించారు.వ్యవసాయాధికారిణి జోకా అమృత వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాలు వివరించారు.

ఆకట్టుకున్న యమలోకం ప్రదర్శన



ప్రత్తిపాడు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ధర్మవరంలో గౌరీదేవి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక కళాకారులు ప్రదర్శించిన యమ లోకం ప్రదర్శన ఆకట్టుకుంది. యమధర్మరాజుగా గరగ వీరబాబు, చిత్రాగ ప్తుడుగా చెన్నాడ అర్జున, మహారాజుగా జి.రాజేష్, డాక్టర్‌గా వి.గణేష్, కక్కగా మంతెన వెంకటరమణ, చుక్కగా సింగిరెడ్డి మధు, శంకరుడుగా ఎస్.చిరంజీవి నటించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



ఒమ్మంగిలో ప్రసంగిస్తున్న ఎస్ఐ లక్ష్మీకాంతం

ప్రత్తిపాడు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ప్రత్తిపాడు ఎస్ఐ ఎస్.లక్ష్మీ కాంతం చెప్పారు. ఒమ్మంగి హై స్కూల్లో శుక్రవారం సాయంత్రం విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థి దశలో ఉత్తమ విద్యను అభ్య సించి సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలన్నారు. సోషల్ మీడియాలో పరిచయాలు, ఆన్‌లైన్ వేధింపులు, ప్రేమ పేరుతో వల వేసిచేసే ఆర్థిక, శారీరక, మాన సిక ఇబ్బందులు మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్‌టీజింగ్, తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు.

కేజీబీవీ పాఠశాల తనిఖీ



సౌకర్యాలపై విద్యార్థులను అడుగుతున్న తహశీల్దార్ కాంతారావు

తొండంగి, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): వాకదారిపేట కేజీ బీవీ పాఠశాలను శుక్రవారం కలెక్టర్ ఆదేశాల మేరకు ఐదు శాఖలకు చెందిన అధికారులు తనిఖీ చేశారు. తహశీల్దార్ టి.కాంతారావు ఆధ్వర్యంలో ఎంపీడీవో, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, ఆరోగ్యశాఖల అధికారులు పాఠశాలలో ఉన్న వివిధ వసతులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. తహశీల్దార్ కాంతారావు విద్యా ర్థులతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకున్నారు. తమకు బెడ్‌లు ఏర్పాటు చేయాలని పలువురు ఆయ నకు తెలిపారు. కిచెన్, మరుగుదొడ్లు, తరగతి గదులు, స్టోర్ రూం, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో అక్కడ అందుతున్న సౌకర్యాలు, ఇబ్బందుల పై ప్రశ్నించారు. భోజన శాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రత్యేకాధికారి రాజేశ్వరి, ఈవోఆర్డీ ప్రేమ్ ఉన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి

తాళ్లరేవు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): తాళ్ల రేవు గ్రామ పంచాయతీ కార్యదర్శి నున్న శంకర నారాయణకు ఉద్యోగోన్నతి లభించింది. కాట్రేని కోన మండల డిప్యూటీ ఎంపీడీవోగా నియమి తులైన అయన్ను పలువురు అభినందించారు.

నిబంధనలు పాటించాలి

పెద్దాపురం,అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): దీపావళిబాణ సంచా విక్రయించే దుకాణ దారులు నిబంధనలు పాటించాలని ఆర్డీవో కె.శ్రీరమణి కోరారు. పట్టణ పరిధిలో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలను ఆమె గురువారం పరిశీలించారు.

రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌కు రౌతులపూడి విద్యార్థిని



రౌతులపూడి, అక్టోబరు 17(ఆంధ్ర జ్యోతి): రాష్ట్రస్థాయి సైన్స్ సెమి నార్‌కు రౌతులపూడి జిల్లా పరిషత్ హైస్కూల్లో పదో తరగతి చదువు తున్న దార్లపూడి హర్ష ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోళ్ల రాంబాబు తెలిపారు. కాకినాడలో జరిగిన క్వాంటం ఏజ్ బిగిన్స్ పొటెన్షియల్ అండ్ ఛాలెంజ్ అంశంపై జిల్లాస్థాయిలో ప్రథమస్థాయిలో నిలిచింది. శనివార విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌లో పాల్గొన నుంచి. పాఠశాల చైర్మన్ షేక్‌సలీమ్, ఉపాధ్యాయులు అభినందించారు.

యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

రంపచోడవరం, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి): యువత శిక్షణ ద్వారా నైపుణ్యాభి వృద్ధి పెంచుకొని ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ డి.భూషణం అన్నారు. అంబుజా ఫౌండేషన్, నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన మూడు నెలలు శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొని శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఆయన మాట్లా డుతూ అన్నిరంగాల్లో యువతకు మార్గదర్శకంగా నిలిచేలా మరిన్నీ కార్యక్రమా లు నిర్వహించాలన్నారు. సెంట్రల్ మేనేజర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

ఏలేశ్వరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రైతులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని మండల వ్యవసాయ అధికారి వెంకటరాజేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఖరీఫ్ సీజ న్‌లో ఉద్యానవన సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పౌర సరఫరాల ద్వారా వ్యవసాయ, ఉద్యానవన సిబ్బంది రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొను గోలు చేస్తారన్నారు. తహశీల్దార్ కుశరాజు, జి.రవి, సత్య, విజయకుమార్, శ్రీనివాస్, చక్రవర్తి పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా యువజన విభాగం కార్యదర్శిగా తాతాజీ

రౌతులపూడి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): వైసీపీ జిల్లా యువజన విభాగం కార్యదర్శిగా మల్లంపేట గ్రామానికి చెందిన పోలుపర్తి తాతాజీ నియమితు లయ్యారు. జడ్పీటీసీ గోల్లు చినదివాణం, వైసీపీ మండలాధ్యక్షుడు చింతకాయల సత్యనారాయణ, సర్పం శ్రీను, మాజీ ఎంపీటీసీ శీరంరెడ్డి నూకరాజు, గొల్లు రమణ, సోమరౌతు రాజా, కోరుప్రోలు దేవు డు, సైపురెడ్డి రమణ హర్షం వ్యక్తం చేశారు.